RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 142, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 02 - సెప్టెంబర్ - 2025, వెల రూ.5/-

## కాళేశ్వరంపై కుట్ర.. నీళ్లన్నీ ఆంధ్రాకే: కేటీఆర్

కాళేశ్వరం దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

ఇది ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసే కుట్ర అని సంచలన ఆరోపణ



- గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించేందుకే ఈ ప్లాన్ అని విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ధ్వజం

## ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ భూకంపం..
## 250 మందికి పైగా మృతి

ఆగ్నేయ ఆఫ్ఘనిస్థాన్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం

కునార్ ప్రావిన్స్‌లో పెను నష్టం వాటిల్లినట్లు వెల్లడి

భూమికి 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం గుర్తింపు



## యుద్ధం ముగియాలి.. శాంతి నెలకొనాలి: పుతిన్‌తో భేటీలో మోదీ

ఎస్‌సీఓ సదస్సులో పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ

యుక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని స్పష్టీకరణ

శాంతి స్థాపన యావత్ మానవాళి ఆకాంక్ష అని వ్యాఖ్య





## చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఓ మైలురాయి..
## తొలిసారి సీఎం అయి నేటికి 30 ఏళ్లు!

1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఏపీ సీఎంగా తొలిసారి బాధ్యతలు

అమరావతి: తెలుగు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రస్థానంలో ఓ కీలక మైలురాయిని చేరుకున్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి నేటికి (సెప్టెంబర్ 1) సరిగ్గా 30 సంవత్సరాలు పూర్తయింది.

మిగతా.. 2లో

## దమ్ముంటే అసెంబ్లీకి రండి...
# తేల్చుకుందాం

### వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్

- ★ రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ
- ★ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్
- ★ బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
- ★ అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ
- ★ రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ
- ★ గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ



అమరావతి: ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం

గత ప్రభుత్వ హయాంలో మిగతా.. 2లో

## రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు



- పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే ఆశయం
- ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నాం
- అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలి
- రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ
- సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు

## కేసీఆర్, హరీశ్ రావులకు
# హైకోర్టులో నిరాశ

- కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ జరిపిస్తామన్న సీఎం
- సీబీఐ విచారణ ఆపాలంటూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ పిటిషన్
- తక్షణ విచారణకు నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం
- పిటిషన్‌పై రేపు విచారణ జరుపుతామని స్పష్టీకరణ
- చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని ఆదేశించలేమన్న హైకోర్టు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణను నిలిపివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తమపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు తమ పిటిషన్‌లో కోరారు. అయితే, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ మిగతా.. 2లో



### మోదీ-పుతిన్ భేటీకి ముందు భారత్‌పై అమెరికా ప్రశంసలు... వ్యూహాత్మక ఎత్తుగడా?

ఎస్‌సీవో సదస్సులో మోదీ-పుతిన్ కీలక భేటీ

సమావేశానికి ముందు స్వరం మార్చిన అమెరికా

- భారత్-అమెరికా బంధంపై విదేశాంగ మంత్రి రూబియో ప్రశంసలు

## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

- ➤ 30 ఏళ్ల కిందట తొలిసారిగా సీఎం బాధ్యతలు అందుకున్న చంద్రబాబు
- ➤ శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ➤ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కితాబు



అమరావతి: చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో ఆయనకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రత్యేక సందేశం విడుదల చేశారు. చంద్రబాబు దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి అని, తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కొనియాడారు. "భవిష్యత్తును ఊహించి ప్రణాళికబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు చంద్రబాబు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు మిగతా.. 2లో



## కాళేశ్వరంపై మా పోరాటం ఫలించింది... బీఆర్ఎస్ బాధ్యత వహించాల్సిందే

- కాళేశ్వరంపై బీజేపీ వైఖరే సరైందని రుజువైందన్న బండి సంజయ్
- బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ చర్యలు ఆలస్యం చేసిందని ఆరోపణ
- వెంటనే సీబీఐ విచారణకు లేఖ పంపాలని ప్రభుత్వానికి సూచన

## తెలుగువాడికి అవకాశం వచ్చింది..
# మద్దతివ్వండి

- ▸▸ ఉప రాష్ట్రపతి బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి
- ▸▸ రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలు పక్కన పెట్టాలన్న రేవంత్ రెడ్డి
- ▸▸ ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్రపతి

మిగతా.. 2లో

## ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు... సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



- బీహార్ ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టులో విచారణ
- నామినేషన్ల చివరి తేదీ వరకు సవరణలకు అవకాశం ఇస్తామన్న ఈసీ
- రాజకీయ పార్టీలు, ఈసీ మధ్య విభేదాలు బాధాకరం అన్న సుప్రీంకోర్టు

## దమ్ముంటే అసెంబ్లీకి రండి...
# తేల్చుకుందాం

మొదటి పేజి తరువాయి



గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

సంపద సృష్టితోనే సంక్షేమం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

రాయలసీమకు రత్నాల హారం

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.

## మోదీ-పుతిన్ భేటీకి ముందు భారత్‌పై
# అమెరికా ప్రశంసలు... వ్యూహాత్మక ఎత్తుగడా?

ఢిల్లీ: షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో) వేదికగా ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల ద్వైపాక్షిక సమావేశానికి కొద్ది నిమిషాల ముందు, భారత్ పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకుంది. ఇప్పటివరకు భారత్‌పై విమర్శలు గుప్పించిన ట్రంప్ యంత్రాంగం నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ, సృజనాత్మకత వంటి అనేక రంగాల్లో సహకారం అద్భుతంగా ముందుకు సాగుతోందని ఆయన కొనియాడారు. "21వ శతాబ్దంలో భారత్–అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న స్నేహమే మా బంధానికి పునాది" అని రూబియో తన పోస్టులో వివరించారు. అయితే, రూబియో ఈ ప్రశంసలు గుప్పించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నుంచి భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కారణమంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం నుంచి భిన్న స్వరాలు వినిపించడం గందరగోళానికి తావిచ్చింది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు చట్టవిరుద్ధమంటూ అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తాజాగా తీర్పు ఇవ్వడం కూడా ట్రంప్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో, నష్ట నివారణ చర్యల్లో భాగంగానే రూబియో ఈ ప్రకటన చేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్‌సీవో వేదికపై భారత్, రష్యా, చైనా వంటి దేశాలు ఒకే చోట చేరడం కూడా అమెరికా వ్యూహాత్మక మార్పునకు కారణమై ఉండొచ్చని వారు భావిస్తున్నారు.

## ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు...
# సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

## కాళేశ్వరంపై మా పోరాటం ఫలించింది...
# బీఆర్ఎస్ బాధ్యత వహించాల్సిందే

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ పార్టీ బీజేపీ మొదటి నుంచి అనుసరిస్తున్న వైఖరే సరైందని మరోసారి స్పష్టమైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఈరోజు ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం అవినీతిపై తాము మొదటి నుంచి సీబీఐ విచారణ కోరుతున్నామని గుర్తుచేశారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేసిందని ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిజానికి తలవంచి, ఈ కేసును సీబీఐకి అప్పగించేందుకు అంగీకరించింది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సీబీఐకి లేఖ పంపాలి" అని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ, గతంలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టోల్ టెండర్ల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని, కానీ నేటికీ అది కార్యరూపం దాల్చలేదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కూడా ఒక డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో ఇంత జరిగాక, బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు.

# "మిస్టర్ గాంధీ.. మీ సీఎం ఏం చేస్తున్నారో మీకు తెలుసా?"

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐ (కేంద్ర దర్యాప్తు సంస్థ) ద్వారా విచారణ జరిపించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రాత్రి కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకట ఆధారంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కాంగ్రెస్‌పై సెటైర్లు సంధించారు. సత్యమేవ జయతే అంటూ కేటీఆర్ ఓ ఆసక్తికర ట్వీట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అందులో.. "కాళేశ్వరంను సీబీఐకి అప్పగించాలని తెలంగాణ కరెన్సీ మేనేజర్ నిర్ణయం తీసుకున్నారు. విపక్ష పార్టీలను నాశనం చేసే సెల్‌గా సీబీఐని గతంలో రాహుల్ గాంధీ అభివర్ణించారు. మిస్టర్ గాంధీ.. మీ సీఎం ఏం చేస్తున్నారో మీకు తెలుసా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అయితే.. ఎన్ని కుట్రలు చేసినా సరే.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తామని, న్యాయయ వ్యవస్థ, ప్రజలపై మాకు నమ్మకం ఉంది అని ట్వీట్‌లో పేర్కొన్నారాయన. ఇదిలా ఉంటే.. గతంలో దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభావితం చేస్తోందని చేసిన ట్వీట్ తాలుకా స్క్రీన్ షాట్‌ను కేటీఆర్ తన ట్వీట్‌లో పోస్ట్ చేశారు. సీబీఐ, ఈడీలాంటి దర్యాప్తు సంస్థలను రాజకీయంగా దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నేతలపై టార్గెట్ చేస్తున్నారని గతంలో రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపించారు. తద్వారా బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని తీవ్రవ్యాఖ్యలే చేశారాయన.

## తెలుగువాడికి అవకాశం వచ్చింది..
# మద్దతివ్వండి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్డీయే అభ్యర్థిని నిలబెట్టిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపిందని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చని, కానీ తెలుగు వ్యక్తికి అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు.

## ఓట్ల చోరీ సమయం.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరం: రేవంత్

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఈ సమయంలో సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరం అని చెప్పుకొచ్చారు. మరోవైపు.. రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే తాను ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు సుదర్శన్ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీపీఐ సీనియర్ నేత నారాయణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్, కర్ణాటక రాజ్యసభ సభ్యుడు నసీర్ హుస్సేన్, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఏ పార్టీతో సంబంధం లేదు, సభ్యత్వం కూడా లేదు. ఓటు చోరీ జరుగుతున్న ఈ సమయంలో న్యాయ కోవిదుడి గెలుపు అవసరం. మీ ఆత్మప్రబోధానుసారం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయండి. రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే ప్రయత్నిస్తోంది. సుదర్శన్ రెడ్డి గెలుపు తెలుగు వారి ప్రతిష్ట పెరుగుతుంది. ఓట్ల చోరీతో ఎన్నికల్లో గెలవాలని బీజేపీ చూస్తోంది. పార్టీలకు అతీతంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించాం. సుదర్శన్ రెడ్డి రాకతో ఎన్డీయేకు బలమైన పోటీ ఇస్తున్నాం. జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ సమయంలో సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరం. ఉపరాష్ట్రపతి రాజీనామా అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. రాజకీయాలు పక్కన పెట్టి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అసదుద్దీన్ ఒవైసీలు మద్దతు ఇవ్వాలని గతంలో విజ్ఞప్తి చేశాను. మళ్ళీ కోరుతున్నాను అని అన్నారు. అనంతరం, అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నేను రాజకీయాల్లోకి ప్రవేశించలేదు. నాకు ఏ పార్టీతోనూ సంబంధం లేదు. ఇక ముందు కూడా ఉండదు. రాజకీయం అనే ముళ్ల కిరిటాన్ని నెత్తి మీద ఎందుకు పెట్టుకున్నావు అని చాలా మంది అడిగారు. రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తు?న్నా అని చెప్పాను. పౌర హక్కులు, సామాజిక న్యాయం గురించి మాట్లాడతాను. ఒక తీర్పు గురించి చర్చను ప్రారంభించారు. ఆ తీర్పు గురించి చర్చిస్తే నేను భయపడతానని అనుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పు గురించి చర్చ చేసేటప్పుడు ముందు దాన్ని చదవాలి' అని హితవు పలికారు.

## కాళేశ్వరంపై కుట్ర.. నీళ్లన్నీ ఆంధ్రాకే: కేటీఆర్
### కాళేశ్వరం దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని, తెలంగాణ జీవనాడి అయిన ఈ ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు ఆందోళనలు చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీ నేతలతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించడం అంటే, దానిని పూర్తిగా మూసివేయడమేనని అన్నారు. "ఇది కేవలం కేసీఆర్‌పై జరుగుతున్న దాడి కాదు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసి, కాళేశ్వరాన్ని ఎండబెట్టి, మన నీటిని పక్క రాష్ట్రాలకు తరలించే పెద్ద కుట్ర" అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఈ కపట నాటకం ఆడుతున్నాయని, ఈ రెండు పార్టీల కుట్రలను సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. నిన్నటి వరకు సీబీఐని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి, ఒక్కరోజులోనే మాట మార్చడం వెనుక ఉన్న శక్తులు ఏంటో ప్రజలకు తెలియాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొడుతోందని ధ్వజమెత్తారు. తమకు కేసులు, విచారణలు కొత్త కాదని, ఏ ఏజెన్సీతో విచారణ జరిపించినా భయపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని, ఈ కుట్రలను ప్రజల ముందు ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు.

## యుద్ధం ముగియాలి.. శాంతి నెలకొనాలి: పుతిన్‌తో భేటీలో మోదీ

ఢిల్లీ: ఉక్రెయిన్ సంక్షోభంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని మరోసారి ప్రపంచ వేదికపై స్పష్టం చేశారు. యుద్ధానికి త్వరగా ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సోమవారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "యుక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. ఇందులో భాగస్వాములైన అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం. ఈ ఘర్షణను వీలైనంత త్వరగా ముగించి, ప్రాంతీయంగా శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే మార్గాలను మనం కనుగొనాలి. ఇది యావత్ మానవాళి పిలుపు" అని స్పష్టం చేశారు. మోదీ వ్యాఖ్యలకు పుతిన్ కూడా సానుకూలంగా స్పందించారు. ఎస్‌సీఓ సదస్సులో తన ప్రసంగం సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారంలో భారత్, చైనా వంటి వ్యూహాత్మక భాగస్వాములు అందిస్తున్న సహకారాన్ని తాము ఎంతగానో గౌరవిస్తున్నామని పుతిన్ పేర్కొన్నారు. గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కుదిరిన అవగాహనలు ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం సుగమం చేశాయని ఆయన ప్రస్తావించారు. ఈ భేటీ తర్వాత ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, పుతిన్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. వాణిజ్యం, ఎరువులు, అంతరిక్షం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించామని వెల్లడించారు. "ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మేం అభిప్రాయాలు పంచుకున్నాం. మన ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి కీలక స్తంభంగా నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు వచ్చిన వెంటనే శనివారం ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్ చేయడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యూరప్ నేతలతో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించారు. ఈ సంక్షోభ పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఎస్‌సీఓ సదస్సు వేదికగా రష్యాకు సరైన సంకేతాలు పంపుతామని మోదీ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## ప్రజలను మోసం చేసేవాళ్లే గొప్ప లీడర్లు: నితిన్ గడ్కరీ

ఢిల్లీ: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే, నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. "ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయతీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలి" అని ఆయన హితవు పలికారు. సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు. అంతిమంగా నిజమే గెలుస్తుందని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజకీయాలపై తన మార్క్ సెటైర్లు వేశారు. గడ్కరీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ప్రభుత్వ నిర్ణయాలపై కోర్టులను ఆశ్రయించడం వల్లే పరిపాలనలో క్రమశిక్షణ పెరుగుతోందని అన్నారు. మంత్రులు చేయలేని పనులను న్యాయస్థానాలు చేయిస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా మంచి పనులు చేసే నేతలకు గౌరవం, చెడు పనులు చేసేవారికి శిక్షలు ఉండవని గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయిన విషయం తెలిసిందే.

## కేసీఆర్, హరీశ్ రావులకు
# హైకోర్టులో నిరాశ

అయితే, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టడానికి, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌ను సాధారణ కేసుల మాదిరిగానే విచారిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు విచారణ చేపడతామని తెలిపింది. అప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వలేమని కూడా కోర్టు తేల్చి చెప్పింది. విచారణ సందర్భంగా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపిస్తామని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై సుదీర్ఘ చర్చ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రమేయం ఉన్నందున, సీబీఐ విచారణే సరైనదని ప్రభుత్వం అభిప్రాయపడింది. అసెంబ్లీ తీర్మానం చేసిన మరుసటి రోజే (ఈరోజు) కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో రేపు జరగనున్న హైకోర్టు విచారణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు అభివృద్ధిని పరుగులు పెట్టించాయి. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలో కొండలు, గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. 90వ దశకంలో ఆయన ఐటీ రంగానికి పెద్దపీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదల కోసం వెలుగు ప్రాజెక్టు ప్రారంభం, మీసేవా కేంద్రాల ఏర్పాటు వంటి నూతన ఆవిష్కరణలు చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు, వీటితోపాటు పారిశ్రామికవృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలనా పగ్గాలు చేపట్టారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢచిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలను తెలియజేస్తుంది. పాలనా వ్యవహారాల్లో టెక్నాలజీ వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి నిర్దేశకత్వంలో మా మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తోంది" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు

మొదటి పేజి తరువాయి

రాజంపేట: రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. "ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చింది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది." అని చంద్రబాబు అన్నారు.

వైకాపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు సవాల్

వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. " మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం." అని చంద్రబాబు సవాల్ విసిరారు.

# చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఓ మైలురాయి..

మొదటి పేజి తరువాయి

నేటికి (సెప్టెంబర్ 1) సరిగ్గా 30 సంవత్సరాలు పూర్తయింది. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ఆయన ప్రస్తుతం నాలుగోసారి సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం విశేషం. 1994 ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించిన తర్వాత పార్టీలో చోటుచేసుకున్న అనూహ్య రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్టీఆర్ స్థానంలో చంద్రబాబు నాయుడు శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఆ క్రమంలో 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన తొలిసారి బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలోని ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పరిపాలనలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'ప్రజల వద్దకే పాలన', 'జన్మభూమి', 'శ్రమదానం' వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు. ప్రత్యేకించి, సాంకేతికతపై ఆయనకున్న ముందుచూపుతో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణానికి పునాదులు వేశారు. ఇది ఐటీ రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టింది. ఆయన హయాంలోనే ఏర్పాటైన డ్వాక్రా సంఘాలు గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాయని విశ్లేషకులు పేర్కొంటారు. రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలోనూ చంద్రబాబు కీలక పాత్ర పోషించారు. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించడంలోనూ చంద్రబాబు ముఖ్య భూమిక వహించారు. 2004, 2009 ఎన్నికల్లో వరుస ఓటముల తర్వాత పదేళ్లపాటు ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. రాష్ట్ర విభజన అనంతరం, 2014లో నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇటీవలి ఎన్నికల్లో ఘన విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన ఆయన, ప్రస్తుతం నవ్యాంధ్ర పునర్నిర్మాణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

## ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ భూకంపం..
# 250 మందికి పైగా మృతి

ఢిల్లీ: ఆగ్నేయ ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. ఆదివారం రాత్రి సంభవించిన ఈ ప్రకృతి విపత్తు కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, మరో 500 మంది తీవ్రంగా గాయపడ్డారు. కునార్ ప్రావిన్స్‌లోని పలు జిల్లాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు దేశ సమాచార మంత్రిత్వ శాఖ అనడోలు వార్తా సంస్థకు వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం గత రాత్రి 11:47 గంటలకు భూమి కంపించినట్టు అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) తెలిపింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.0గా నమోదైంది. భూమికి 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జీఎఫ్‌జెడ్) పేర్కొంది. భూకంప కేంద్రం బసావుల్ పట్టణానికి 36 కిలోమీటర్ల ఉత్తరాన ఉన్నట్టు గుర్తించారు. లోతు తక్కువగా ఉండటంతో నష్టం తీవ్రత ఎక్కువగా ఉంది. కునార్ ప్రావిన్స్‌లోని నూర్ గల్, సావ్కి, వాత్‌పూర్, మనోగీ, చపా దారా జిల్లాల్లో అత్యధిక ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఈ భూకంప ప్రభావం ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ నుంచి సుమారు 370 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వరకు కనిపించింది. ఇక్కడ కూడా కొన్ని సెకన్ల పాటు భవనాలు కంపించాయని ఏఎఫ్‌పీ జర్నలిస్టులు పేర్కొన్నారు. అక్టోబర్ 7, 2023న కూడా ఆఫ్ఘనిస్థాన్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఆ విపత్తులో కనీసం 4,000 మంది చనిపోయారని తాలిబన్ ప్రభుత్వం అంచనా వేయగా, ఐక్యరాజ్యసమితి మాత్రం మృతుల సంఖ్య సుమారు 1,500 అని పేర్కొంది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అత్యంత ఘోరమైన ప్రకృతి వైపరీత్యాలలో ఒకటిగా అది నిలిచింది.

# పుట్టవాని గూడ గ్రామ పంచాయితీ కార్యాలయం పనులు ప్రారంభం

## పుట్టవాని గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ నాయక్.



షాద్ నగర్,సెప్టెంబర్01(నేటిశుభోదయ): షాద్ నగర్ నియోజక వర్గని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి శరవేగంగా ముందుకు తికెలుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పుట్టాని గూడ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని పుట్టవాని గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతవత్ భాస్కర్ నాయక్ తెలిపారు.సోమవార పుట్టవాని గూడ మాజీ డిప్యూటీ సర్పంచ్ మల్లెల లావణ్య కృష్ణా,కేతవత్ బాస్కర్ నాయక్ అధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయానికి గత నెలలో ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగిందన్నారు.అయితే పనులు చేపట్టాడానికి ఎంపీ డీపీఓ కార్యాలయం నుంచి ఏఈ నర్సింగ్ రావు విచ్చేసి ప్రత్యేకంగా ముగ్గు పర్చి పనులు ప్రంభించడం జరిగిందని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాపురం సదానందం గౌడ్,పెద్దిని కృష్ణా,పట్నం రాజు,బర్ల నారాయణ,పెద్దిని జంగయ్య,పెద్దిని.యాదయ్య,జంగా శ్రీకాంత్,జంగా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ లారీలను పట్టుకున్న కమర్షియల్ టాక్స్ అధికారులు

## కారంపూడి స్టేషన్ కు తరలించిన లారీలు



నేటి శుభోదయ 01 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: ప్రకాశం జిల్లా మార్టూరు నుండి మహారాష్ట్రకు బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీలను తెల్లవారుజామున 3.00 గంటలకు మాచర్ల, నరసరావుపేట రహదారిలో సేల్ టాక్స్ అధికారులు 8 లారీలను స్వాధీనం చేసుకొని కారంపూడి పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్టు తెలుస్తుంది..

### మహారాష్ట్ర డ్రైవర్ లారీ డ్రైవర్ ఆవేదన



గ్రానైట్ లారీలు సంబంధించిన లారీ డ్రైవర్లు మాట్లాడుతూ తమకు అన్ని బిల్లులు ఉన్నాయని గ్రానైట్ లోడ్ చేశారని మాకు ఎటువంటి బిల్లులు ఇవ్వకుండా లారీల ముందు సరుకును తరలించే వ్యక్తులు లారీలను తరలిస్తుండగా కారంపూడి పరిసర ప్రాంతాల్లో కమర్షియల్ టాక్స్ అధికారులు పట్టుకొని కారంపూడి స్టేషన్లో అప్పగించినట్లు లారీ డ్రైవర్ తెలిపారు. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది...!

# పారిశుధ్యం... పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం..!

## ఇంటి పన్నుపై ఉన్న శ్రద్ధ.. పారిశుద్ధం పనులపై ఉండదా...!



నేటి శుభోదయ 1 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి మండలంలోని పలు గ్రామాలలోనీ వార్డుల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా మారింది. వీధుల్లోని చెత్తకుప్పలను పారిశుధ్య సిబ్బంది తరలించాల్సి ఉండగా, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం... పర్యవేక్షణ లేకపోవడంతో ఎక్కడిక్కడే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. దీంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లడంతోపాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రజలు చెత్తను ఆరుబయట వేయకుండా అధికారుల అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. అలాగే చెత్తడబ్బాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో వృథాగా మారాయి. దీంతో స్థానికులు చెత్తను రోడ్లపై వేయడంతో కోతులు, పందులు, కుక్కలు చెల్లాచెదురుగా చేస్తున్నాయి. దీంతో గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచకుంటే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది.ఇప్పటికైె నా అధికారులు స్పందించి గ్రామాలలోని చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఫ్) నుండి కొల్లూరు మండలం ఇచ్చిన ఎమ్మెల్యే నక్క ఆనందబాబు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: అనంతవరం గ్రామానికి చెందిన ఇద్దరు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సి మ్ ర్ ఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో అనంతవరం గ్రామం 1. దాసరి సుధామయి జాలాఖరి కి 3,50,000 /- 2. ఆలపర్తి లాభాను కి 20,000 /- మొత్తం 3,70,000/-మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు .

# గుంటూరు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి దర్శించుకుని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు...





నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: కార్పొరేటర్ కాంద్రకుంట గురవయ్య నేతృత్వంలో కొండా వెంకటప్పయ్య పంతులు (కేవీపీ) కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో కొలువుదీరిన బొజ్జ



గణపయ్యను శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి దర్శించుకుని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండా నాగేశ్వరరావు, తిరుమలేశ్వరరావు, విజయ్, జరపాల సాంబయ్య, కేతావత్ రవీంద్ర నాయక్, అనిల్ నాయక్, కోటా వేణుగోపాలరావు, కటకం కోటేశ్వరరావు, పవన్ కుమార్, ప్రేమ్ కుమార్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, దాసరి గోపి తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు 50 ఏళ్ల ప్రజాజీవితం ఆదర్శం, నిజాయతీకి నిలువుటద్దం

## అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబుకి పోటీ లేరు, రాలేరు రాష్ట్రంలో త్వరలోనే 10 లక్షలమందికి కొత్త పింఛన్లు వినుకొండ పింఛన్ల పంపిణీలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



నేటి శుభోదయ 01 పల్నాడు జిల్లా వినుకొండ : సీఎం చంద్రబాబు 50 ఏళ్ల సుదీర్ఘ ప్రజాజీవితం ఆదర్శమని, నీతినిజాయతీలకు నిలువుటద్దం, ఆయనకు సాటి లేరు, వేరెవరూ రాలేరని అన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు.



తొలిసారి సీఎంగా బాధ్యతలు తీసుకుని 30 ఏళ్లు అవుతున్న సందర్భాన్ని తరచి చూస్తే సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా నిలిచారని కొనియాడారు.త్వరలోనే సుమారు 10 లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వినుకొండ ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న మొదటిసారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని అప్పట్నుంచీ ప్రజా జీవితంలో అరుదైన ఆదర్శ సీఎంగా దేశంలోనే నిలిచారన్నారు . మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సముచిత అవకాశాలు ఇచ్చారని, రాజకీయాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించారన్నారు. దేశంలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించిన తొలి సీఎం చంద్రబాబు అని మహిళలందరూ చాలా గర్వంగా చెబుతున్నారన్నారు. పింఛన్ల విషయానికొస్తే ఒకే సంతకంతో రూ.3 వేల పింఛను రూ. 4వేలు.. దివ్యాంగులకు పింఛన్ రెట్టింపు చేసిన ఏకైక సీఎం చంద్రబాబు అని, అలాంటి పాలనలో ఎవరు దేనికి భయడాల్సిన పరిస్థితి రాదన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైకాపా చేస్తున్న విష ప్రచారాల్ని నమ్మాల్సిన పని లేదన్నారు. 64లక్షల మందికి ఏటా రూ,34 వేల కోట్లతో అందిస్తున్న సామాజిక పింఛన్లు దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ల మొత్తం లబ్దిదారుల్లో 1శాతం అర్హత లేని వారు ఉండడం గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు నిదర్శనమని, వాటినే సరిచేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనర్హులుగా తేలిన వారిపై కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని, ఈలోపుగా వారే స్వచ్ఛందంగా వదులుకుంటే మంచదని సూచించారు. రైతులంతా స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన అమరావతిపై ఇప్పటికీ అమానుష అసత్య ప్రచారాలు వైకాపాకి నీచ వైఖరికి నిదర్శనమన్నారు. వీటి మధ్యనే సీఎం చంద్రబాబు పోలవరం, అమరావతిని పరుగులు పెట్టిస్తున్నారని త్వరలో ఆ ఫలితాలు చూస్తామన్నారు. 90శాతం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరి కరాలను రైతులంతా సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటల్లో కొత్త విప్లవం తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా



దర్బార్‌ను సద్వినియో గం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా చేయగలిగిన పనులు, పరిష్కరించగలిగిన సమస్యలు అన్నీ అక్కడ చెప్పుకోవచ్చని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని వారు వాటి కోసం దరఖాస్తులు చేసుకోవాలని... అవి వచ్చిన వెంటనే అర్హత ఉన్న వారి నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్న వారణం - విశ్వ కారణం

## విఘ్న నాయకుడికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విశిష్ట పూజలు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: "సమస్త వేదాలకు మూలమైన ఓంకార రూపం.. సకల దేవతా సమిష్టి స్వరూపం.. సర్వ విఘ్న సంహారం.. మహా గణపతి అవతారం" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే ఆయన అనాదిగా "విఘ్న వారణం - విశ్వ కారణం" అంటూ విశ్వ జనులచే విశిష్టమైన ఆది పూజలు అందుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. గుంటూరులో వినాయక చవితి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన ప్రత్యేక మండపాలలో అనేక రూపాలలో కొలువైన బొజ్జ గణపయ్యను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దర్శించుకున్నారు. అరండల్‌పేటలో బార్ కౌన్సిల్ మెంబర్ వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి నేతృత్వంలో పరిహార్ యూత్ గణేష్ ఉత్సవ్ సర్కిల్, కొరిటపాడులో కార్పొరేటర్ యక్కల మారుతీ కోటి లింగారెడ్డి నేతృత్వంలో కొరిటపాడు యూత్, నెహ్రూనగర్‌లో



గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్, శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్, ఆర్టీసీ కాలనీలో కార్పొరేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శేషగిరి పవన్‌కుమార్ నేతృత్వంలోని కార్మిక సంక్షేమ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, ఆర్ అగ్రహారంలో వైసీపీ నేత టీఎల్వీ వీరాంజనేయులు ఆధ్వర్యంలో, ఏటీ అగ్రహారంలో కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి, శ్రీరామ్ నగర్‌లో షేక్ రోషన్ నేతృత్వంలో స్థానికులు ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వమే గణేశ తత్వమని పేర్కొన్నారు. సర్వత్రా సమంగా వ్యాపించిన ఏకీకృత చైతన్యమే ఏకదంత వినాయకుడని తెలిపారు. అందరూ సమదృష్టిని అలవరచుకోవాలని చెప్పే సమిష్టి తత్వం అదేనన్నారు. వ్యక్తిలో శక్తిని, వ్యవస్థలో స్ఫూర్తిని నింపే సద్గుణ గణాలకు అధిపతి గణపతి అన్నారు. విఘ్నాన్నే ఆయుధంగా ప్రయోగించి ఏ కార్యాన్నైనా సానుకూలం చేయగల విజ్ఞుడు విఘ్న నాయకుడని లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డితో పాటు షేక్ మస్తాన్‌వలి, గులాం రసూల్, బత్తుల దేవానంద్, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, యర్రం కృష్ణారెడ్డి, కౌండిన్య, రేజేటి నవీన్, సుబ్బరాజు, వార్డు అధ్యక్షుడు రామదాస్, సిద్దుల శ్రీనివాసరావు, కోటి, వనజాక్షి, సీతారామిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు తోపుడు బండ్లు,విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన

# గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

## బతుకు బండికి వెన్నుదన్ను పేదలకు చేతనైనంతలో సాయమందిద్దాం సమాజ సేవకు ముందుకు రావడం అభినందనీయం తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సహకారం అందించిన మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య




**(నేటి శుభోదయ):** నిరుపేదలకు అందే చిరుసాయం వారి జీవితాలకు ఆధారంగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరు నగరంలో డీఎస్ నగర్ లో ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య సహకారంతో ఒక్కొక్క తోపుడు బండి రూ.10 వేలు, ఇస్త్రీ బండి రూ.15 వేలతో సమకూర్చారు. వీటిని లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల ద్వారా వారి జీవనం సాఫీగా కొనసాగుతుందని తెలిపారు. పేదలకు తన వంతు సాయం అందించాలనేమంచి గుణం కలిగి ఉండటం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల జీవనోపాధి పెంచేందుకు ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో వీధి వ్యాపారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పీ4 కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒక తోపుడు బండి ద్వారా ప్రతి రోజూ కుటుంబాన్ని పోషించుకునే ఆత్మస్థైర్యం కలుగుతుందని అన్నారు. సాయాన్ని అందుకున్న వీధి వ్యాపారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం రుణాలందించి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. మార్ట్ ల ఏర్పాటు ద్వారా మహిళలు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో వేముల శ్రీను, చల్లా ఆంజనేయ ప్రసాద్, వహీద్, వాకా వీరారెడ్డి, రవి, అర్జున్, ముసలయ్య, నరేంద్ర, అచ్చి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# ఉత్సవాలు సామరస్యానికి ప్రతీక

## వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే నసీర్

## పండుగ ఆనందంగా జరుపుకోవాలని పిలుపు





నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ఉత్సవాలను సామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాలను ఆదివారం ఎమ్మెల్యే నసీర్ దర్శించుకున్నారు. ఆయా మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు ద్వారా ఐకమత్యం పెరుగుతుందని తెలిపారు. ఒక వీధిలో వారు తామంతా ఒకటేననే భావన కలుగుతుందని చెప్పారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నారని అన్నారు. వినాయక నిమజ్జన సమయంలో ఎంతో సమన్వయంతో వ్యవహరించాలని, యువత క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అప్పుడే సంబరాలను ఆనందంగా నిర్వహించుకోగలుగుతారని చెప్పారు.



## గుంటూరు నగర అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ నూరి ఫాతిమా ని శాలువా కప్పి, బొకే అందించి గౌరవప్రదంగా కలవడం జర్గింది.






నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగర మరియు తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో ఏటి కోటేశ్వర గారిని గుంటూరు నగర యువజన విభాగ అధ్యక్షులు గా నియమించిన సందర్భంగా, గుంటూరు నగర అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ నూరి ఫాతిమా ని శాలువా కప్పి, బొకే అందించి గౌరవప్రదంగా కలవడం జర్గింది.

## గుంటూరు 16 మంది యువత మన గుంటూరు నగర అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ వైస్సార్సీపీ నూరి ఫాతిమా సమక్షంలో పార్టీ లో చేరడం జరిగింది





నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగర మరియు తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో, 57వ వార్డ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో సురేంద్ర గారి ఆధ్వర్యంలో గడ్డిపాడు ప్రాంతానికి చెందిన 16 మంది యువత మన గుంటూరు నగర అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ నూరి ఫాతిమా సమక్షంలో పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ నూరి ఫాతిమా పార్టీ లో చేరిన వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించి, వారికి పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ లో 466 బార్లకు లైసెన్సుల కేటాయింపు..



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు : నూతన బార్ పాలసీ ప్రకారం రాష్ట్రంలో 466 బార్లకు లైసెన్సులు కేటాయించారు.. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 924 బార్లలో ఓపెన్ కేటగిరికి 840, రిజర్వ్ కేటగిరికి 84 కేటాయించారు.. వాటిలో కనీసం నాలుగు చొప్పున దరఖాస్తులు వచ్చిన 466 బార్లకు లాటరీ విధానంలో లైసెన్సులు కేటాయించారు.. కాగా, మరో 40 బార్లకు నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు రావడంతో వీటికి సోమవారం వరకు గడువు పొడిగించారు...

## సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహదినం



మంథని, సెప్టెంబర్–1, నేటిశుభోదయ : తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ, టీపీఆర్ఎంఈఏ కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా భోజన విరామ సమయములో సోమవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలపాలని ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పాల్గొన్న తెలంగాణ మినిస్టీ రియల్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రంగు రవి ,ఎంపీవో సంఘం అధ్యకులు శ్రీ వెన్నపు రెడ్డి అనిల్ రెడ్డి , ఎంపీడీఓ శశికళ,పంచాయితీ కార్యదర్శులు , మండల పరిషత్ సిబ్బంది , సూపర్ డెంట్ సురేష్ ,నాగరాజు , ప్రసాద్ ఆకాశ్, పోచం సంతోష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వము ఆధ్వర్యంలో తెనాలి మండలంలోని నందివెలుగు గ్రామంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత "స్మార్ట్" రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి ఆదివారం పాల్గొన్నారు

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: పెమ్మసాని కామెంట్స్ భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా స్మార్ట్ కార్డులను ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా అమలులోకి తీసుకొస్తున్నాం. అలాగే పెన్షన్లు పరుగు రూ. 4వేలను అందించడం అనేది యావత్ దేశంలో



ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతుంది.దేశంలో ఆఖరికి అగ్రగామిగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా నెలకు పెన్షన్ రూ. 2000లను మాత్రమే అందజేస్తున్నారు. తల్లికి వందనం ద్వారా ఒకే రోజున రూ. పదివేల కోట్లను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. అన్నదాత సుఖీభవ ద్వారా దాదాపు రూ. 3,175 వేల కోట్లకు పైగా నగదు రైతులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. వీటికి తోడు అభివృద్ధి ఎక్కడా ఆగకుండా అమరావతి గాని, పోలవరం గాని, రాష్ట్రంలో రోడ్లు మన మరమ్మతులు,




నిర్మాణాలు గానీ చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. ఎన్నికలకు ముందు మేము నందివెలుగులోకి రావాలంటే ఎంత ఇబ్బంది పడ్డామో మాకు, మనోహర్ కి బాగా తెలుసు. కానీ ఇవాళ రోడ్లు ఎలా ఉన్నాయనేది ఒకసారి అందరూ గమనించాలి. ఇలా అన్ని వర్గాలను మెప్పిస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం. గ్రామ స్వరాజ్యం సాధించిన నాడే నిజమైన స్వరాజ్యం సాధించినట్లు అన్నది ఈ ప్రభుత్వం నిజం చేస్తుంది. జరుగుతున్న అభివృద్ధిని గమనించి ఎవరైతే మీకు న్యాయం చేయగలరో, ఏ ప్రభుత్వం మీకు అండగా ఉండగలదో మీరే నిర్ణయించుకుంటారని కోరుకుంటున్నాము. అగ్ని



ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు న్యాయం జరగడంలో సబ్ కలెక్టర్ సింహా ప్రతి అంశం లోను తోడుగా ఉండి పనిచేసి బీమా నగదు రావడంలో పూర్తిగా సహకరించారు.

### నాదెండ్ల మనోహర్ కామెంట్స్

రాష్ట్రవ్యాప్తంగా కోటి 46 లక్షల మందికి స్మార్ట్ కార్డ్ సేవలు అందిస్తున్నాము. తద్వారా రాష్ట్రంలోనే నాలుగు కోట్ల మందికి పైగా



ప్రజలకు రేషన్ కార్డు సేవలు అందుబాటులోకి వస్తున్నాయి కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వాలు ప్రజలతో సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతున్నాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లను ఉపయోగించి ప్రజలు అందిస్తున్నాము. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పిన హామీ ప్రకారం అందరికీ సిలిండర్ల సబ్సిడీ అందజేస్తున్నాము.

## సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుంది.. గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్,.

**(నేటి శుభోదయ):** గుంటూరు "ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీ విత్ డిస్ట్రిక్ట్ పోలీస్ ఫోర్సస్ " కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్, గారి సాన్నిధ్యంలో, అదనపు ఎస్పీ (ఏ ఆర్) శ్రీ ఏ.హనుమంతు ఫ్లాగ్ ఆఫ్




చేసి ఈ ర్యాలీకి శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా సైకిల్ తో పాల్గొన్న ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమై, మ్ టి బి సెంటర్ వరకు వెళ్లి తిరిగి పోలీస్ కార్యాలయానికి చేరింది. పెద్ద ఎత్తున పోలీస్ అధికారులు, సిబ్బంది సైకిళ్లపై పాల్గొని ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.



### ఈ ర్యాలీ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం :

పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం పెంపొందించడం.

రోజువారీ విధుల్లో చురుకుదనం, మానసిక ఉల్లాసం పెంచడం.

ఆరోగ్యకర జీవన విధానం ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం

ఆరోగ్యకర పోలీస్ – భద్రత గల సమాజం" అనే సందేశాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడం.

### జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే పోలీస్ దళం ఆరోగ్యంగా, దృఢంగా ఉండటం అత్యంత అవసరం. ఫిట్ ఇండియా కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో చురుకుదనం, ఆరోగ్య స్ఫూర్తి పెంపొందించి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించేలా చేస్తుంది. అందువల్ల ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది క్రమం తప్పకుండా వ్యాయామం, క్రీడలు, సైక్లింగ్ వంటి ఆరోగ్యకర కార్యకలాపాలను అలవర్చుకోవాలి" అని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లా



పోలీస్ అధికారులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొని ప్రజలకు ఫిట్నెస్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ ర్యాలీలో ఎస్పీ గారు, అదనపు ఎస్పీ తో పాటు డీఎస్పీలు అరవింద్ , శివాజీ రాజు , ఏడుకొండల రెడ్డి , ఎస్బి సీఐ అలహరి.శ్రీనివాస్ , ఇతర సీఐలు,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి "కంబాల" చేయూత



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి వైద్య ఖర్చులకు 64,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీకి చెందిన మందపాటి నాగేంద్రుడు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి, అతనికి ఇంటికి వెళ్లి కంబాల శ్రీనివాసరావు పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అరుంధతి పేటలో ఏనుగుల వెంకయ్యమ్మకి నడుములో ఇన్ఫెక్షన్ వచ్చి చికిత్స పొందుతుంది. ఆమెను పరామర్శించి 10,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఇదే పేటలో అనారోగ్యంతో బాధపడుతున్న చీపురుపల్లి రాజ్యలక్ష్మికి 2,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పాత అంబేద్కర్ కాలనీలో డొక్కా శివ శంకర్ కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చి, మంచానికే పరిమితం అయ్యాడు. అతనిని పరామర్శించి, వైద్య ఖర్చులకు 10,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వెలంపేటలో బీజేపీ కార్యకర్త పిల్లి హర్ష, పెద్దనాన్న పిల్లి నిరంజన్ నడుము, కాలు విరిగిపోయి నడవలేని స్థితిలో ఉన్నాడు, అతని పరామర్శించి,10,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త జీ. సతీష్, అతని తల్లిదండ్రులు, వెంకటేష్, పద్మలు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారిని పరామర్శించి, వైద్య ఖర్చులకోసం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన గురువేల రామకృష్ణ పక్షవాతంతో మంచానపడ్డాడు. అతనికి 7,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పెంటపల్లి గ్రామానికి చెందిన జలతరపు లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెను పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, వెంకన్న దొర, కాళ్ళ బుజ్జి, కాకర దుర్గారావు, మండే గౌతమ్, మందపాటి సతీష్, కేబుల్ రాజు, పిల్లి హర్ష తదితరులు పాల్గొన్నారు..

## శోభాయాత్రలో పాల్గొన్న గోకవరం బిజెపి నాయకులు





గోకవరం నేటి శుభోదయ: రాజమండ్రిలో సోమవారం జరిగిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం శోభాయాత్రలో పాల్గొన్న గోకవరం మండల బిజెపి నాయకులు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో జిల్లా ముఖ్య కేంద్రాలలో నూతనంగా ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన పివిఎన్ మాధవ్ సారథ్యం శోభాయాత్ర లు నిర్వహిస్తూ అందులో భాగంగా సోమవారం రాజమండ్రిలోని వై జంక్షన్ నుండి సుబ్రహ్మణ్య మైదానం వరకు వేలాదిమంది కార్యకర్తలు అభిమానుల తో కలసి శోభాయాత్ర నిర్వహించి సుబ్రహ్మణ్యం మైదానంలో బహిరంగ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి గోకవరం నుండి సీనియర్ బిజెపి నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి కోన వెంకట సురేష్, మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర, సీనియర్ బిజెపి నాయకులు ఉంగరాల ఆది విష్ణు, కుసుమంచి నాగేశ్వరరావు, తామరల రాంబాబు, మామిడి అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు



## పిజిఆర్ఎస్ కు విభాగాధిపతులతోపాటు క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు విభాగాధిపతులతోపాటు క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 32 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ గారు అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్–ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 24 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగం 2, బర్త్ అండ్ డెత్ విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంఒహెచ్(ఇంచార్జి) రామారావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.





# పిచ్చి మొక్కల తొలగింపు

## సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, సెప్టెంబర్ 1 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) రోడ్డుకు ఇరువైపులా పుచ్చి మొక్కలు పెరిగిపోయి వాహనదారులు పడే ఇబ్బందులు చూసి వాటిని తొలగించే కార్యక్రమానికి పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ శ్రీకారం చుట్టారు. సోమవారం అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల పిచ్చి మొక్కలు పెరిగిపోయి రోడ్డు మూసుకుపోవడం వలన వాహనదారులకు ఇబ్బంది కరంగా మారింది. దాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ వెంటనే జెసిబితో జంగిల్ క్లియరెన్స్ చేపించడం ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి వీధిలో పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు చేపట్టినట్లు సర్పంచ్ విజయకుమార్ తెలిపారు. గ్రామంలోని సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కరించేందుకు కృషిచేస్తానని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుందని, గ్రామస్థులు సహకరించాలని కోరారు. పంచాయతీ ఈవో బి.అనిత, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు కలసి దగ్గర ఉండి పిచ్చి మొక్కల తొలగింపు చేపించడం జరిగింది. వాహనదారులు, గ్రామ ప్రజలు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



# సెప్టెంబర్ 3 న వైకల్య నిర్ధారణ శిబిరం

## మండల విద్యాధికారి దాసరి లక్ష్మి

మంథని, సెప్టెంబర్-01, నేటి శుభోదయ : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం సెప్టెంబర్ 3 న మంథని మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులకు అలిటంకో, సమగ్ర శిక్ష పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత పరికరాల కోసం వైకల్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరుగుతుంది.మంథని మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యంగా విద్యార్థులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ కోరారు. ఇతర వివరాలకు విలీన విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, సౌజన్య లను 99486 75249 , 944 1090 692 ఈ నెంబర్లలో సంప్రదించాలన్నారు. శిబిరానికి వచ్చే విద్యార్థులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్,ఆదాయ ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు వెంట తీసుకెళ్లాలని కోరారు.

# లండన్ లో తెలుగు విద్యార్థుల వినాయక నిమజ్జనం





మంథని, సెప్టెంబర్-01, నేటిశుభోదయ : గణపతి నవరాత్రుల సందర్భంగా లండన్ లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ విద్యార్థినీ,విద్యార్థులు గత ఆరు రోజులుగా గణపతిని పూజిస్తూ,పూజలు అందుకున్నారు. సోమవారం అన్న ప్రసాద వితరణ చేసి అనంతరం గణపతిని ఊరేగింపుగా నృత్యాలు,పాటలు పాడుతూ తీసుకెళ్తూ అందరూ బాగుండాలని గణపతి ని వేడుకుంటూ గణపతి బప్పా మోరయ్య అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కంది అక్షయ్ రెడ్డి, త్రినాధ్, ఆకాష్, చరణ్, కావేరి, సాయి, ప్రేమ్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





నేటి శుభోదయ : సెప్టెంబర్ పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ పట్టణంలోని సీతయ్య నగర్ లో వినాయక మండపాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు సోమవారం సందర్శించారు. పట్టణంలో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినుకొండ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు. ఆయనతోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, విగ్రహ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 69వ జీవిత బీమా వారోత్సవాలు ప్రారంభం




మాచర్ల పల్నాడు జిల్లా నేటి శుభోదయం సెప్టెంబర్ 1: 69వ జీవిత బీమా వారోత్సవాలు స్థానిక ఎల్ఐసి శాటిలైట్ ఆఫీసులో సోమవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర బాబు డెవలప్మెంట్ అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి పాలసీదారులు, సంస్థ ఘనతకు ముఖ్య కారకులయిన ఏజెంట్స్ కు 69 వ జీవితబీమా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ నాగేంద్రబాబు పాలసి దారులనుద్దేశించి మాట్లాడుతూప్రైవేట్ సంస్థలను నమ్మవద్దని, గత 68 సంవత్సరాల నుండి ఎల్ఐసి పాలసీదారులకు సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందింది అన్నారు. 14 దేశాల్లో మొత్తం 2048 బ్రాంచీలు, 91,606 మంది ఉద్యోగస్తులు, 14లక్షల, 86 వేల 851 మంది ఏజెంట్స్, తమ వ్యాపార దక్షత తో సంపాదించిన మొత్తం నిఖర ఆస్తులు 56,22,929.99 కోట్లు కాగా, లైఫ్ ఫండ్ 47,84,941.86 కోట్లు, మరియు ప్రీమియం పై ఆదాయం 4,88,148.17 కోట్లని, మొత్తం క్లయిమ్స్ 229.31లక్షలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్లు బి. కొండా నాయక్, వి సత్యనారాయణ, ఇ. మారుతీ రావు, రామావత్ బిచ్చాలు నాయక్, ఎల్ఐసి ఏజెంట్లు కేపీ సిద్ధమరాజు, పోలా ప్రసాద్ రావు పందిరి శ్రీనివాసరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, డి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..

# అర్జీల ను సత్వరమే పరిష్కారం చేయాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు



మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ - 01 (నేటి శుభోదయ) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం. శేషగిరి రావు తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత భవనాల పునాదులు కొత్త అంతస్తుల భారాన్ని మోయగలవా?

**నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు.....**

**పాత ఇళ్లపై మేడలు...**

**మున్సిపల్ ఆదాయానికి గండి...**

**అక్రమ నిర్మాణాల జోరు.....**

**అధికారుల నిర్లక్ష్యంపై పలు అనుమానాలు!**

**పట్టించుకోని టౌన్ ప్లానింగ్ సిబ్బంది.....**







నేరెడ్ మెట్, సెప్టెంబర్ 01బీ నేటి శుభోదయ: మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా విచ్చల విడిగా కొనసాగుతోంది. కొందరు అధికారులు, సిబ్బంది అండదండలతో నిబంధనలకు పాతర వేస్తూ పాత ఇళ్లపై అదనపు అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. "మేడ మీద మేడ కడుతున్నా... అనుమతులు ఎక్కడ?" అని ప్రశ్నించినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ దందా వల్ల ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్‌మెట్ డివిజన్‌లో ఉన్న సైనిక్ విహార్ రోడ్డు నెంబరు 5, ప్రశాంత్ నగర్ సిరిపురి కాలనీరోడ్, ద్వారకా మయి కాలనీ వంటి ప్రాంతాలలో యథేచ్ఛగా పాతింటిపై కొత్తగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. సైనిక్ విహార్, ప్రశాంత్ నగర్ సిరిపురి కాలనీ రోడ్డులో ఒక పాత ఇంటిపై ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా రెండు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తుండటం అధికారుల పర్యవేక్షణ లోపానికి అద్దం పడుతోంది. అదేవిధంగా, ద్వారకమయి కాలనీలో కూడా పాత భవనాలపై కొత్తగా అదనపు అంతస్తులను యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. ఇందుకు అధికారుల నిర్లక్ష్యం మాత్రమే కాకుండా కొందరు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం అన్ని అనుమతులతో నిర్మాణాలు చేపడుతున్న వారిని చిన్న చిన్న కారణాలతో వేధించే అధికారులు, ఇలా నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి పటిష్టత ప్రమాణాలు పాటించకుండా కడుతున్న నిర్మాణాలను చూసీచూడనట్లు వదిలేయడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాత భవనాల పునాదులు కొత్త అంతస్తుల భారాన్ని మోయగలవా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



ఎలాంటి స్ట్రక్చరల్ ఇంజనీర్ పర్యవేక్షణ లేకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కడుతున్న ఈ భవనాల వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినాసరే, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్ ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి, మల్కాజిగిరి సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులైన సిబ్బందిపై, యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఘనంగా 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోకవరం నేటి శుభోదయ: గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. మొదటగా ఎల్ఐసీ నిగమ్ గీత్ ఆలపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.బి కొండలరావు జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారులకు చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ ప్రపంచంలోనే జీవిత బీమా సంస్థ మూడవ స్థానంలో ఉన్నదని తెలియజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి సూర్యనారాయణ మాట్లాడుతూ 1956వ సంవత్సరం సెప్టెంబర్ ఒకటో తేదీన సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రారంభించిన ఎల్ఐసి సంస్థ దిన దిన అభివృద్ధి చెంది ఇప్పటికి 57 లక్షల కోట్లు నికర ఆస్తులు కలిగి,30 కోట్ల పాలసీదారులతో ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నదని, భారతదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఏకక సంస్థ భారత జీవిత బీమా సంస్థని తెలియజేశారు.ఈ వారోత్సవాలు ఏడు రోజులు జరుగుతాయని,విద్యార్థినీ,విద్యార్థులకు క్విజ్,వ్యాసరచనపోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానము చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీయమ్ వి.విజయ్ కోటేశ్వరావు,ఆఫీసర్లు ఎలిపే శ్రీనివాస్, చంద్రశేఖర్,పోతురాజు ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కె మురళి కృష్ణ,సెక్రెటరీ ఎం రవీంద్ర, జాయింట్ సెక్రటరీ రాధాకృష్ణ,ట్రెజరర్ లీలా కృష్ణ,ఆనంద్, మధు,సత్యనారాయణ,డెవలప్మెంట్ ఆఫీసర్స్ రంగనాథ్, చంద్రమౌళి, బాలాజీ, ఎల్ఐసి అసోసియేట్ బి సుదీర్ ప్రసాద్, మహిళా ఉద్యోగులు ఈ లక్ష్మి,పద్మలత, అనూష తదితర సిబ్బంది,ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,చోడిశెట్టి గుప్తా,కరిబండి నాగేశ్వరరావు,పడమటి నాగేశ్వరరావు,కరి బండి విష్ణు,మసి ముక్కుల రామకృష్ణ, అడపా శివరామ వాకచర్ల రామకృష్ణ, తలారి సూర్యప్రకాశరావు,మెప్పెల్లి జయరాజు తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం...

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య



నేటి శుభోదయ 1 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల ఒకటో తారీకున వారి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ సిబ్బంది పెన్షన్లు అందజేస్తారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య తెలిపారు. అర్హులై ఉండి పెన్షన్ రానివారు ఉన్నయెడల ఆయా గ్రామ సచివాలయాల్లో గాని లేదా తమ దగ్గరకు వచ్చిన కచ్చితంగా పెన్షన్ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.. సోమవారం కారంపూడి లోని 285 బూతులో స్థానిక నాయకులతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గారి సారధ్యంలో రాబోయే రోజుల్లో టిడిపి పార్టీని మరింత పటిష్టం పరిచి మరోసారి వైసిపి అరాచక పాలన రాకుండా అడ్డుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు తుపాకుల రత్తయ్య, కాచవరం మాజీ సర్పంచ్ సయ్యద్ రహీం తదితరులు పాల్గొన్నారు...

# డ్రోన్ సహాయంతో కషాయాలను పిచికారీ







గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండలంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న వరి పంటలపై ఆశించే తెగ్గుళ్లను, పురుగులను అరికట్టడానికి డ్రోన్ సహాయంతో కషాయాలను పిచికారీ చేయిస్తున్నామని గోకవరం మండలం ఎమ్టిఎల్ బసవన్న గౌడ్, ఎమ్టి ఎల్.దేవి తెలిపారు. మండలం లోని రంపఎర్రంపాలెం, కామరాజుపేట యూనిట్ల పరిధిలో పెంటపల్లి, రంపఎర్రంపాలెం, గోకవరం గ్రామలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వరి చేలుపై వేపపిండి కషాయం, పాల ఇంగువ, చేపబెల్లం ద్రావణం కలిపి 25 ఎకరాలలో పిచికారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ లు సౌజన్య, ఉమాదేవి, ఐసిఆర్పి సూర్య కుమారి, దొరబాబు, షుస్మా,, సుజాత, మాదవి, లక్ష్మి, చిన్నారి మరియు రైతులు పాల్గొన్నారు...



# వితంతువులకు! వృద్ధులకు ఎన్.టి.ఆర్ భరోసా! ఒక ధైర్యం



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ ప్రతినిధి): వితంతువులకు, వృద్ధులకు, ఎన్.టి.ఆర్.భరోసా పెన్షన్ సౌకర్యం కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఒక ధైర్యంమని,1 పస్టు తారీకునే ఇంటివద్దనే ఇవ్వడం ఓబృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జెడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, స్పష్టం చేశారు. సోమవారం కుందులూరు పంచాయతీ కొక్కెరగూడెం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్.టి.ఆర్, భరోసా పెన్షన్ పథకం ఎంతో ఇష్టమైన పథకమని ఆయన చెప్పారు.పాలనపట్ల, సంక్షేమ పథకాలపట్ల ఆయన కమిట్మెంట్ అద్భుతమైనధని ఆయన అన్నారు.రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా 1 పస్టు తారీకునే పెన్షన్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కితాబ్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గా 30 ఏళ్లు పూర్తిచేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఈ సందర్భంగాశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని విపత్కకర పరిస్థితులు ఎదురైనా!...

## ఏం.పి.డి.ఓ,!పి ఇమా ఇమ్మనిఎల్!...



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 1(నేటి శుభోదయ ప్రతినిధి): ఎన్ని విపత్కకర పరిస్థితులు ఎదురైనా!వరద తీవ్ర రూపం దాల్చినా ఎన్.టి.ఆర్,భరోసా పెన్షన్ ఇచ్చే కార్యక్రమం,నిర్వహించామని మండల పరిషత్ అధికారి ఇమ్మనిఎల్, చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో సంబవించిన గోదావరి,శబరి, వరదల కారణంగా మండలంలో సుమారు 50 గ్రామాలకు రోడ్లు బ్లాక్ అవ్వడం వలన ప్రజలు నాటు పడవలపై అత్యవసర పరిస్థితులలో మండల కేంద్రాలకు , రాకపోకలు కొనసాగిస్తున్నారు.ఈ నేపధ్యంలో అనగా సెప్టెంబర్ 1వ తారీకున ఎన్.టి.ఆర్, భరోసా పెన్షన్ ఇచ్చే కార్యక్రమం విజయవంతం చేశామన్నారు. పంచాయతీ కార్యదర్శులకు , సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ జారీచేశామన్నారు.మండల సచివాలయ సిబ్బంది వరద ప్రవాహాన్ని ఎదుర్కొని నాటుపడవలపై ముంపు గ్రామలకు,రీహేబిటెషన్,కేంద్రాలకు చేరుకొని పెన్షన్ లు ఇస్తున్నందుకు పెన్షన్లు దారులు మండల ప్రజలు హర్షంవ్యక్తం చేశారన్నారు ఈ సందర్భంగా ఏం.పి.డి.ఓ సిబ్బందిని అభినందించారు.

# ముప్పై ఏళ్లుగా లాలాపేట చంద్రబాబునాయుడు నగర్‌లో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా....



**కోళ్ల వెంకటేష్ యాదవ్**

లాలాపేట, సెప్టెంబర్ 1 :నేటి శుభోదయ: లాలాపేట చంద్రబాబునాయుడునగర్ కాలనీలో ముప్పై ఏళ్లుగా నిరంతరాయంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం కాలనీవాసుల ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తోంది. కాలనీ ఏర్పాటైన రోజునుంచి ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను అలంకారంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని కాలనీ నాయకుడు కోళ్ల వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "కాలనీవాసులంతా భక్తిశ్రద్ధలతో కలిసికట్టుగా గణనాథుడి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. సాంప్రదాయబద్ధమైన సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, సంగీత విందులు, అన్నప్రసాద వితరణతో ఈ వేడుకలు కాలనీకి ప్రత్యేక శోభను తెస్తున్నాయి" అని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విశేష స్పందన రాబట్టింది. వందలాది భక్తులు గణనాథుడి ఆశీస్సులు అందుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్ యాదవ్‌తో పాటు ముగ్గు వెంకటేష్, శ్రీనివాసులు, రవి, వడ్డెర శ్రీను, వీరేశ్ యాదవ్, ఇబ్రహీం, చందర్ ఆనంద్, అంజి, గోపాల్, కోళ్ల నర్సింగ్ యాదవ్, కోళ్ల భవానీ, కోళ్ల అమరేశ్వరీ తదితరులు పాల్గొన్నారు. కాలనీలోని ప్రజలు ఒకే కుటుంబంలా గణపతి ఉత్సవాలను జరుపుకోవడం విశేషం. ఈ వేడుకలు సామాజిక ఐక్యతకు దారితీస్తున్నాయని కోళ్ల వెంకటేష్ యాదవ్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు, వినాయకుడి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# పల్నాడు జిల్లా సంక్షేమ అధికారి కి ఘన సత్కార్యం

## గిరిజన సంక్షేమ అధికారి డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి




**నేటి శుభోదయ1 సెప్టెంబర్ పలనాడు జిల్లా నరసరావుపేట : పదోన్నతి పొందిన గిరిజన సంక్షేమ అధికారి పలనాడు జిల్లా నుండి ప్రమోషన్పై డిప్యూటీ డైరెక్టర్ గా గిరిజన సంక్షేమ శాఖ విజయవాడకి వెళుతున్న శుభ సందర్భంలో శుభాకాంక్షలు ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని టీచర్స్ జిపిఎస్, టీచర్ స్, సీఆర్పీఎస్, డిప్యూటీ డైరెక్టర్ జోష్న కి శుభాకాంక్షలు తెలిపారు**



## నేను పదవిలో ఉన్నా లేకున్నా సుల్తాన్ పల్లి గ్రామానికి అభివృద్ధి పనులు చేపట్టడంలో ముందుంటా

### - సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దండు. ఇస్తారి



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 1(నేటి శుభోదయ): నేను పదవిలో ఉన్నా లేకున్నా సుల్తాన్ పల్లి గ్రామానికి అభివృద్ధి పనులు చేపట్టడంలో ముందుంటానని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.సోమవారం సుల్తాన్ పల్లి గ్రామానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మా గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి సూచించారు.అనంతరం మాజీ సర్పంచ్ దండు ఇస్తారి మాటకు కట్టుబడి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అద్వర్యంలో సి ఆర్ ఆర్ గ్రాండ్ నిధులు 2 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన సూచించారు.అయితే అభివృద్ధి పనుల కోసం మంజూరైన నిధులు 2 కోట్ల 40 రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.అందులో కాచారం నుంచి సుల్తాన్ పల్లి వరకు బీటీ రోడ్డు కోసం 2 కోట్లు,సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధి కోసం 30 లక్షలతో సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కేపీ దొడ్డిలో 5 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు,5 లక్షలు రూపాయలు డ్రైనేజ్ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు నీరటి తన్వి రాజు ముదిరాజ్ లు కలిసి గ్రామనికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి దోదపడుతున్నందుకు మా గ్రామాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ.



కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలో గణనాథుడి సేవలో కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 1(నేటి శుభోదయ): సకల పాపాలు హరించాలంటే వినాయక నవరాత్రులలో ప్రత్యేకంగా ఆరాధించాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోనీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్,బాబుల్ రెడ్డి నగర్,సాయిబాబా నగర్,లక్ష్మి కూడా నేతాజీ నగర్,శ్రీరామ్ నగర్ లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,అన్నదానం కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు.

## చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దివంగత మహానేత డాక్టర్ వై.యస్ .రాజశేఖర రెడ్డి గారి 16వ వర్ధంతి కార్యక్రమం నకు ఆహ్వానం



నేటిశుభోదయబ్యూరో గుంటూరు: మాజీ మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని గారి ఆధ్వర్యంలో రేపు అనగా ది 2/ 9/ 25 మంగళవారం ఉదయం 9:00 గంటలకు వారి నివాసం నందు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించబడును. అనంతరం అక్కడ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పట్టణంలోని పలు చోట్ల గల వైయస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ ది 2/9/25 ఉదయం 9 గంటలకు మాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని నివాసం వద్ద నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం ను జయప్రదం చేయవలసిందిగా తెలియజేస్తున్నాము సమయాభావం వల్ల కొందరికి ఫోన్లు రాకపోయినప్పటికీ ఈ మెసేజ్ చూసుకొని ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమమునకు హాజరు కావలసిందిగా తెలియజేస్తున్నాము. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, చిలకలూరిపేట నియోజకవర్గం

# దేశంలోనే నిరుద్యోగంలో ఏపీకి మూడో చోటు

### కూటమి ప్రభుత్వానికిది సిగ్గు చేటు!లివైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: దేశంలోనే అత్యధిక నిరుద్యోగులు గల రాష్ట్రాల జాబితాలో మన రాష్ట్రం మూడో చోటు ఆక్రమించడం సిగ్గు చేటని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో నిరుద్యోగితా శాతం 14.6 శాతం ఉంటే... మన రాష్ట్రంలో అది 21 శాతంగా నమోదవడం కూటమి ప్రభుత్వ విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన నిందించారు. సోమవారం పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, కూటమి పాలనపై, ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిపై నిప్పులు చెరిగారు. బాబొస్తే జాబొస్తుందనీ.. 20లక్షల ఉద్యోగాలతో రాష్ట్రంలో నిరుద్యోగం నిర్మూలిస్తామనీ.. ఒకవేళ ఉద్యోగం కల్పించలేని పక్షంలో నెలనెలా మూడు వేల రూపాయల భృతి చెల్లిస్తామనీ.. మాయమాటలు చెప్పి చంద్రబాబు గద్దెనెక్కారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది పాలన పూర్తయినా ఎక్కడా ఒక్క ఉద్యోగం కూడా కల్పించిన పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. కొత్త ఉద్యోగాల మాట దేవుడెరుగు కానీ.. ఉన్న ఉద్యోగాలనే చంద్రబాబు ఊడగొడుతూ నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారని పానుగంటి విమర్శించారు. వైయస్ జగన్ తన హయాంలో సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా రాష్ట్రంలో కొత్తగా నాలుగు లక్షల మందికి ఉద్యోగం కల్పించిన వాస్తవాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతే కాక స్కిల్



డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్, ఆప్కాస్ తదితర సంస్థల సాయంతో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలలో పేదరికపు చిమ్మ చీకట్లు పారద్రోలి ప్రగతి కాంతులు నింపారని ఆయన వివరించారు. అయితే చంద్రబాబు తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయడం, ఏపీ ఫైబర్ నెట్ మూసివేయడం, స్కిల్ డెవలప్‌మెంట్, ఆప్కాస్ తదితర సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా లక్షలాది మంది ఉద్యోగాలు ఊడబీకి వారి కుటుంబాలను బజారు పాల్జేశారని ఆరోపించారు. ఫలితంగానే మన రాష్ట్రం నిరుద్యోగం విషయంలో దేశంలోనే మూడో స్థానానికి ఎగబాకిందని పానుగంటి చైతన్య ధ్వజమెత్తారు. ఇదేదో తాము చెబుతున్న మాట కాదనీ.. స్వయంగా లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక వెల్లడించిన నగ్న సత్యమనీ.. ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 29 సంవత్సరాల లోపు యువతీ యువకులలో నిరుద్యోగిత 21శాతంగా ఉన్నట్లు సదరు నివేదిక వెల్లడించిందని ఆయన వివరించారు. వాస్తవం ఇలా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంటే.. మాటల్లో తప్ప చేతల్లో విజనరీ లేని వెటరన్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు రెడ్ బుక్ రాజ్యాంగ సృష్టికర్త లోకేష్, ప్రశ్నించడం కోసమే పుట్టానని చెప్పుకోవడమే తప్ప అసలు ప్రశ్నించడమే మానేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రం - తాము విశేష ప్రతిభా పాటవాల కారణంగా రాష్ట్రంలో అనేక కొత్త కంపెనీలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయనీ.. అందరికీ ఉద్యోగాలు కల్పించామనీ.. గొప్పలు చెప్పుకొంటూ గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నారని హేళన చేశారు. ఇది ఖచ్చితంగా యువతను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఇప్పటికైనా కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి యువతకు నిజాయితీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. లేని పక్షంలో యువత ఆగ్రహ జ్వాలల్లో కూటమి ప్రభుత్వానికి భవిత లేకుండా పోతుందని పానుగంటి చైతన్య హెచ్చరించారు.

# నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవి విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు







చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ, వైరా పి.హెచ్.సి. ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి, [illegible] కార్యాలయ సబార్డినేట్ నరసింహం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి.ఎస్.సి.డి.ఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా, కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు. పదవి విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు.రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు. పదవి విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావడం, తన పని తాను సిన్సియర్ గా చేశానని అన్నారు. ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు. నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సి సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు. పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు ప్రజల నమ్మకం సీఎం చంద్రబాబు

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### చంద్రబాబు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి... నేటితో 30 ఏళ్లు పూర్తి

### చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన... ఎమ్మెల్యే రాము

### విజన్ ఉన్న నాయకుడు ఉంటే అభివృద్ధితోపాటు... ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది

### వైజాగ్,అమరావతిలను విశ్వ నగరాలుగా తీర్చిదిద్దడంలో చంద్రబాబు సక్సెస్



గుడివాడ సెప్టెంబర్ 1( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కోట్లాది తెలుగు ప్రజల నమ్మకం సీఎం చంద్రబాబు అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. విజన్ ఉన్న నాయకుడు ఉంటే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో చంద్రబాబు హయాంలో చూసామన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తి కావడంతో ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మీడియా ముఖంగా ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు సీఎం అవ్వడం వల్ల లబ్ధి పొందిన కోట్లాదిమందిలో... తాను ఒకటినని ఎమ్మెల్యే రాము అన్నారు. క్వాంటం వ్యాలీ సదస్సులో పాల్గొన్న అందరూ సీఎం చంద్రబాబును చూసి ఎంతో గర్వపడతారన్నారు.విజన్ ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఎన్ని గొప్ప కార్యక్రమాలు జరుగుతాయో.. ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికే కళ్లారా చూసారన్నారు.నాడు అన్న ఎన్టీఆర్ ప్రజలను బాధ్యతగా భావిస్తే చంద్రబాబు ప్రజల బాధ్యతతో పాటుగా, అభివృద్ధిని కూడా చేసి చూపించారని అభివృద్ధికి నిలువెత్తు చిరునామా చంద్రబాబు అని ఆయన కొనియాడారు. చంద్రబాబు అంటే కోట్లాది తెలుగు ప్రజల నమ్మకమని ఆయన సీఎం అవ్వడం అనేది తెలుగు ప్రజల భాగ్యమని ఎమ్మెల్యే రాము అన్నారు.నాడు హైదరాబాద్ ను విశ్వ నగరంగా ఎలా అభివృద్ధి చేశారో... నేడు వైజాగ్, అమరావతి, రాష్ట్రంలోని పలు ప్రాంతాలను విశ్వ నగరాలుగా అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు సక్సెస్ అవుతున్నారన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని, ఏడాదిన్నర కూటమిపాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చంద్రబాబు పాలనదక్షితఃకు నిదర్శనమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వేర్ హౌసింగ్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని సంక్షేమం మరియు అభివృద్ధి మన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తెలియజేశారు





## గుంటూరు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వేగంగా చేపట్టి త్రాగునీటి సరఫరాని పునరుద్ద రించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగరంలోని నెహ్రూ నగర్ పంప్ హౌస్, సంజీవయ్య నగర్ రైల్వే గేటు దగ్గర చేపట్టిన త్రాగునీటి పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనులను నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వేగంగా చేపట్టి త్రాగునీటి సరఫరాని పునరుద్దరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నెహ్రూ నగర్, సంజీవయ్య నగర్ దగ్గర జరుగుతున్న పైప్ లైన్ ఇంటర్ కే కనెక్షన్ పనులను పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రధాన పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనులను ప్రారంభించామని, ఇంటర్ కనెక్షన్ పూర్తయితే నగరంలో త్రాగునీటి సరఫరాలో మెరుగైన ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. పైపులైన్ ఇంటర్ కనెక్షన్ పనుల వేగవంతం కోసం ఇప్పటికే ఇంజినీరింగ్ అధికారులకు షిఫ్ట్ ల వారీగా విధుల కేటాయించామని, అందుకు తగిన విధంగా పనులను ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతరం జరిగేలా కాంట్రాక్టర్ తో సమన్వయం చేసుకోవాలని ఆదేశం ఈఈని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున పనులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ చర్యలకు సిద్దంగా ఉండాలని సూచించారు. ఈఈలు, డిఈఈలు ఇంటర్ కనెక్షన్ పనులు జరిగే ప్రాంతంలోనే ఉండి పర్యవేక్షణ చేయాలని, పనులను నిర్దేశిత గడువుకు ముందే పూర్తి చేసి తాగునీటి సరఫరా యధావిధిగా ఇచ్చేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, ప్రతి ఇంటి నుండి తడిపొడిగా వ్యర్థాలు తీసుకోవాలని, కార్మికులు, కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. రోడ్ల మీద, డ్రైన్ల మీద ఆక్రమణలు లేకుండా సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి భాధ్యత తీసుకోవాలన్నారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.







## 15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు
# పీజేటీఏయు గుర్తింపు పత్రాలు జారీ

### ఆకుకూరల సాగు కి రోబోల తోడ్పాటు
### మానవ రహిత వ్యవసాయ లక్ష్యసాధనలో తొలి అడుగు



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 1(నేటి శుభోదయ): పీజేటీఏయు పరిధిలోని అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్లో 15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు గుర్తింపు పత్రాలని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అందజేశారు. ఈ సంస్థలు డీజేటీఏయు అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్ లో విజయవంతంగా సాంకేతిక శిక్షణ పూర్తి చేసుకున్నాయి. అగ్రి హబ్ తరఫున ఇప్పటికి సుమారు 150 అంకుర సంస్థలకు నాబార్డ్ సహాయంతో తోడ్పాటు నందించామని జానయ్య వివరించారు. ఇందులో భాగంగా కూరగాయల సాగులో మానవ ప్రమేయం తగ్గించి రైతులకు తోడ్పాటు అందించేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులు ఆవిష్కరించిన రోబో ని అల్దాస్ జానయ్య ఈ కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించారు. అలాగే గ్రామీణ యువత,అభ్యుదయ రైతులకు చేయూతనందించే కార్యక్రమంలో భాగంగా నాబార్డ్ ఆర్థిక సహకారాన్ని ఆరుగురికి అందజేశారు. అంతేకాకుండా మరో రెండు అంకుర సంస్థలకు ఒక్కొక్క దానికి 40 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం పీజేటీఏయు అగ్రి హబ్ ద్వారా అందజేశారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత భారత్ గా రూపొందించాలన్న లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని అల్దాస్ జానయ్య అన్నారు. ఆ వికసిత్ భారత్ సాధనలో వ్యవసాయానిది కీలకపాత్ర అని ఆయన స్పష్టం చేశారు. దేశ సంపద మూలాలు ఈనాటికీ గ్రామీణ భారతంలో,వ్యవసాయ రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ రంగాలకి పెద్దపీట వేసి వ్యవసాయంతో పాటు వ్యవసాయ పరిశ్రమలు,వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జానయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నాబార్డ్ డీజీఎం దీప్తి,డబ్ల్యూ హెచ్ యుబి ప్రతినిధి సీత,పీజేటీఏయు రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్. విద్యాసాగర్,ఏజీ హెచ్ యుబిఎండి. జి. వెంకటేశ్వర్లు,వివిధ అంకుర సంస్థల ప్రతినిధులు,విద్యార్థులు,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లాను గుర్రం జాషువా జిల్లాగా పేరు మార్చాలి..



నేటి శుభోదయ1 సెప్టెంబర్ పల్నాడు జిల్లా నరసరావుపేట : మహాకవి,నవయుగ కవి చక్రవర్తి, సామాజికవేత్త, కవి కోకిల, పద్మశ్రీ గుర్రం జాషువా పేరు పల్నాడు జిల్లాకు పెట్టడం సముచితమని కోరుతూ జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మందా వెంకట్రావు పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినుకొండ గడ్డపై పుట్టి సామాజిక మార్పు కోసం ఆయన కలంతో అనేక ఖండకావ్యాలను రాసి తెలుగు వాడి ఖ్యాతిని అఖండ భారతావని గుర్తించే విధంగా తన కవితలు ఉన్నాయని తెలియజేస్తూ అలాంటి మహనీయుని పేరును పలనాడు జిల్లా కు నామకరణ చేసి పల్నాడు ప్రాంతానికి చెందిన చాట్రగడ్డ పాడు పాడు నివాసి అయిన ఒక మహా కవి కి మంచి గౌరవాన్న ఇప్పించవలసిందిగా కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఇప్పటికే కొన్ని జిల్లాలకు మహనీయుల పేర్లు పెట్టడం జరుగుతుందని ఈ క్రమం లో గుర్రం జాషువా పేరు పెట్టడం ఎంతో సముచితమని విశ్వ కవిగా కీర్తి పొందిన మహనీయునికి ఇచ్చే గౌరవమని తెలియజేస్తూ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవ సంస్థ కార్యదర్శులు ఎం అబ్రహం, ఎస్ దేవ సహాయం, పి మధు, ఎం నాగేశ్వరరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

### – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
### నిర్దేశిత లక్ష్యం మేరకు ఓపెన్ స్కూల్లో మహిళలను జాయిన్ చేయాలి
### పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలి
### ఇందిరా మహిళా శక్తిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా శక్తిపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఏకరూప దుస్తుల కుట్టు పనులు, ఎర్రుపాలెం, కల్లూరులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అక్షరాస్యత పెంచే దిశగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని మహిళలను గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో నమోదు చేయాలని ఏపీఎం వారిగా లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, రాబోయే సమావేశం నాటికి లక్ష్యాలు చేరుకోని ఏపిఎం లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రణాళిక ప్రకారం అడ్మిషన్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అర్బన్ ప్రాంతాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఎంపిక చేసిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు పనులు ప్రారంభం కావాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం నూతన స్వశక్తి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎస్.హెచ్.జి. లో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, ఎన్.పి.ఏ. రికవరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు

### డిసిసి జనరల్ సెక్రెటరీ మంకాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 1: మండల పరిధిలోని ఎనిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గణనాధునికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి జనరల్ సెక్రటరీ మంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు,సంపదలు,జ్ఞానం ఆయురారోగ్యాలు ఉండాలని,ఎలిమినేడు గ్రామ భక్తులకు అన్ని విధాలుగా విజ్ఞానం అందించాలని,సుఖశాంతులతో ఎల్లవేళలా ప్రజలపై దీవెనలు ఉండాలని. అదేవిధంగా గ్రామస్తులంతా గణనాధిని ఆశీస్సులతో పాడిపంటలు మంచిగా పండి,వర్షాలు బాగా కురవాలని అందరికీ మంచి జరగాలని, వినాయకుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, హనుమంత్,సురేష్ ,బన్నీ ,బాలరాజ్ మహేష్, శివ శంకర్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద వివక్షత - భద్రతా గాలికేనా?

నేటి శుభోదయ 1 సెప్టెంబర్ పలనాడు జిల్లా నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు ఎత్తివేసినప్పుడు అది కళ్లారా చూడాలనే తపనతో సుదూర ప్రాంతాలనుంచి వేలాది మంది ప్రజలు వస్తుంటారు. డ్యామ్ అందాలు ఒకవైపు, ప్రకృతి వైభవం మరోవైపు కలిసిన అద్భుత దృశ్యం. కానీ ఈ అందాలను తిలకించడమే ఒక అభిజాత వర్గానికి మాత్రమే ప్రత్యేక హక్కుగా మారిపోయిందంటే? ప్రభుత్వం, అధికారులు "భద్రతా కారణాలు" చెబుతూ సామాన్య ప్రజలను డ్యామ్ పైకి అడుగు పెట్టనివ్వడం లేదు. కానీ ఇదే సమయంలో అక్కడ పనిచేస్తున్న కొంతమంది అధికారుల బంధువులు, స్నేహితులు, పరిచయస్తులు మాత్రం ఫోన్ కాల్‌ల ఆధారంగా కార్లలో డ్యామ్ పైకి వెళ్ళిపోతున్నారు. ఈ క్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది గేట్‌కీపర్లుగా మారి, గేట్లు తెరవడం-మూయడం పనిలో మునిగిపోతూ, డ్యామ్ భద్రతను రెండో స్థానానికి నెట్టేశారు.

### ఇదేంటి భద్రతా విధానం?

సామాన్య ప్రజలకు "సంక్షేమం కోసం" అని చెప్పి గేట్లు మూసేయడం. ప్రభావశీలుల కోసం మాత్రం ప్రత్యేక మార్గాలు చూపించడం భద్రతా నిబంధనల పేరుతో ఒకరికి నిషేధం, మరొకరికి అనుమతి ఇవ్వడం. ఇది నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి తూటాలు పొడిచే చర్య. డ్యామ్ లాంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు వద్ద ఈ తరహా నిర్లక్ష్యం కొనసాగితే, అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?




### ప్రజల కళ్లలో స్పష్టమవుతున్న ప్రశ్నలు:
### భద్రత అంటే కేవలం మాటలకేనా

సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కేవలం "తలుపులు తెరవడానికి" నియమించబడినవారా? సామాన్య ప్రజలు రెండో రకపు పౌరులా? భద్రతా నిబంధనలలో సమానత్వం ఉండాలి. లేకుంటే ఇవన్నీ కేవలం ప్రదర్శనకే పరిమితమై, లోపల మాత్రం వివక్షతే పరిపాలిస్తున్నదని స్పష్టమవుతుంది. నాగార్జునసాగర్ డ్యామ్ ప్రజల ఆస్తి. అది కొంతమంది అధికారుల బంధువుల ప్రత్యేక పర్యాటక కేంద్రం కాదు. డ్యామ్ భద్రతపై రాజీ పడే హక్కు ఎవరికీ లేదు. ప్రజలను ఆపుతూ, పరిచయబలం ఉన్నవారికి అనుమతులు ఇచ్చే ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలి. లేకపోతే ఈ "భద్రత" అన్నది ప్రజల కళ్లలో కేవలం ఒక నాటకమే అవుతుంది!

## హిందూ ధర్మ పరిరక్షణమే నా ధ్యేయం..

### –కంబాల శ్రీనివాసరావు



గోకవరం నేటి శుభోదయ: హిందూ ధర్మ పరిరక్షణ తన ధ్యేయమని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామం మెయిన్ రోడ్డు లో వినాయక నవరాత్రి మహోత్సవలు సందర్భంగా వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు సోమవారం పాల్గొన్నారు. తొలిత కమిటీ సభ్యులు, మహిళలు, ఆయనకు ఘన స్వాగతం పలికారు, స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 40,000 వేలు రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసేన సంస్థ ద్వారా ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్నారు, ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గల్లో తమ సేవా కార్యక్రమం విస్తృతంగా జరుగుతు న్నాయని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నానని వెల్లడించారు. అలాగే బూరుగుపూడి సాయి గణపతి మండపానికి 10,000 వేలు రూపాయలు విరాళం అందించారు. అనంతరం నందరాడ గ్రామంలోని మెయిన్ రోడ్ లో ఉన్న వినాయక మండపాన్ని దర్శించుకుని, కమిటీ సభ్యులకు 10,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే నందరాడలోని కొత్త కాలనీ వినాయక మండపాన్ని దర్శించుకుని కమిటీ సభ్యులు 5000 రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పసల గణేష్, దేశాల నరేష్, వెంకన్న దొర, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, నందూరి దుర్గారావు, ఆయా వినాయక మండపాల కమిటీ సభ్యులు గ్రామస్తులు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం బాధ్యతారాహిత్యం ఆందోళన కలిగిస్తున్నది

### పల్లె ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వాల నిర్లక్ష్యం దారుణం
### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి తీవ్ర ఆవేదన



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: తుపానుల తర్వాత పల్లెల్లో పారిశుద్ధ్య లోపం ప్రబలి, డెంగ్యూ, మలేరియా, పాముకాటు వంటి ప్రమాదకర వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి మండిపడ్డారు. కొణిజర్ల మండలం పెద్దగోపతి, కొణిజర్ల ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం అందక ఎందరో పేదలు అనారోగ్యంతో మృతి చెందుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రస్తుత ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల వైద్య సేవలు, తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది, అవసరమైన మందులు, మెరుగైన ఆసుపత్రి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి, పల్లె ప్రజల ప్రాణాలను కాపాడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు కిలారి మాధవరావు, ఖాదర్ బాబు, బానోతు వెంకన్న, భూక్య వీరన్న, రాజకుమార్, బూర ప్రసాదరావు, పోయింది నాగేశ్వరరావు, బూర సుధాకర్, బండారు బ్రహ్మం, బెల్లంకొండ కృష్ణ, దొడ్డ సురేష్, ఉసికల చిరంజీవి, నాగయ్య, వెంకటేశ్వర్లు, ఉపేందర్ రెడ్డి, పుల్లయ్య, భూషయ్య, గురవయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.






## గుంటూరు పింఛన్ల పెంపుతో ప్రతి ఇంటా సంతోషం

### ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చిందంటే అవ్వతాతల మోముల్లో ఆనందాలను చూస్తుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పింఛన్లను ఎమ్మెల్యే నసీర్ స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ సక్రమంగా అందుతుందా ? పింఛన్ డబ్బులతో ఆనందంగా ఉన్నారా ? ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో నాలుగేళ్ల కాలంలో కేవలం రూ.1000 మాత్రమే పింఛన్ పెంచారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4 వేలకు పింఛన్ పెంచామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్లతోపాటు వికలాంగ పింఛన్ రూ.6 వేలకు పెంచామని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పది రెట్లు పింఛన్ పెంచారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు.







# ప్రియమైన మీకు!...

### జనసేనానికి పుట్టినరోజు శుభాకాంక్షలు!...
### జనసేనాని పుట్టినరోజు వేడుకలకు జనసైనికులు సిద్ధం!...
### జనసేన మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ!...




వి.ఆర్.పురం, సెప్టెంబర్ 1(నేటి శుభోదయ ప్రతినిధి): జనసేనాని పుట్టినరోజు వేడుకలకు జన సైనికులు సిద్ధంగా ఉన్నారని జన సేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టంచేశారు. సోమవారం ఆయన నేటి శుభోదయ ప్రతినిధితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పుట్టినరోజు వేడుకలు వరరామచంద్రాపురంలో నిర్వహించేందుకుసిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరదలు వరరామచంద్రాపురం మండలాన్ని చుట్టుముట్టినవేళ ఆర్భాటాలకు వెళ్ళకుండా జన సైనికుల మధ్యలో ప్రజలసమక్షంలో నిర్వహించేందుకుఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నాలుగు దిక్కులా వరదలు ఉన్నాయని వరదలు ఉన్నా, జనసేనాని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. కార్యకర్తలు , అభిమానులు, పార్టీ నాయకులు,భారీగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.



## దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం



పులిచెర్ల, సెప్టెంబర్ 1,(నేటి శుభోదయ) : మండలంలోని కల్లూరు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయములో సోమవారం దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా దొరస్వామి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ మంగళవారం ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామికి క్షీరాభిషేకం అభిషేకం నిర్వహిస్తారని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## పత్తి కుంటలో నిమజ్జనం అయిన వినాయక వ్యర్థాలను తొలగింపు

### డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి






రాజేంద్రనగర్,సెప్టెంబర్1(నేటి శుభోదయ): మూడవ రోజు ఐదవ రోజు నిమజ్జనం అయిన వినాయకుల వ్యర్థాలను పత్తి కుంటలో నుంచి తొలగించి శుభ్రం చేయడం జరిగిందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ లోని పత్తి కుంట సందర్శించిన డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,ఈఈ నరేందర్ గౌడ్,వైద్య అధికారి రజినీకాంత్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,ఈ.వేణుగోపాల్,కాంట్రాక్టర్ బ్రహ్మం,పోలీస్ అధికారులు వెంకటేష్,ఇతర సిబ్బంది కలిసి పత్తి కుంట సందర్శించి ఐదవ రోజు కావడంతో ఆదివారం వేలాది భక్తులు వివజనానికి రావడం జరిగిందన్నారు. రోజు అంతా శుభ్రం చేసి బేబీ పాండ్లో వాటర్ నింపేసి రేపు ఏడో రోజు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.

## మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి శ్రీకారం



పులిచెర్ల,సెప్టెంబర్ 1,(నేటి శుభోదయ) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పారిశుధ్యం సమస్య పరిష్కారానికి భూగర్భ జలాల పెంపుదలకు దోహదం చేసే కొత్త డ్రైన్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది అవే మ్యాజిక్ డ్రైన్స్, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 100 గ్రామాలలో తొలి దశలో మ్యాజిక్ డ్రైన్లు నిర్మిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో పులిచెర్ల,బంగారుపాలెం, నగిరి,రామకుప్పం మండలాల్లో ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి నిర్మాణానికి పునాది వేశారు . పులిచెర్ల మండలంలో రాజుల పల్లి పంచాయతీలో మ్యాజిక్ డ్రైవ్ నిర్మాణానికి పునాది వేశారు. ఇదివరలో సిమెంట్ కాలువ నిర్మాణానికి 50 లక్షలు రూపాయలు ఖర్చు చేసేవారు అయితే మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణానికి కిలోమీటర్ ఏడు లక్షలతో నిర్మాణాలను పూర్తి చేస్తారు . రాజుల పల్లెలో మ్యాజిక్ డ్రైన్లు పనులను ఎంపీడీవో రాజశేఖర్ బాబు,ఉపాధి ఏపీవో సౌభాగ్యవతి,టెక్నికల్ అసిస్టెంట్ సుభాషిణి పర్యవేక్షిస్తున్నారు

## శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, సెప్టెంబర్ 1,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్రరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సామజిక సేవకులకు రాయల చారిటబుల్ ట్రస్ట్ వారి సన్మానం

### నిస్వార్థ సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సన్మానం



యాడికి సెప్టెంబర్ 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలో విద్య, ఆరోగ్య, సామాజిక సేవ కార్యక్రమాలలో సేవలందిస్తున్న వారికి రాయల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పసల శ్రీధర్ వారి సేవలను గుర్తించి సోమవారం సన్మానం చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల మరి కొంతమంది స్ఫూర్తి పొంది వారిలో సేవా తత్వాన్ని వెలికి తీయవచ్చని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పసల శ్రీధర్ మరి ఎంతో మందికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. విదేశాలలో ఉంటున్న సొంత ఊరిని మరిచిపోకుండా తన వంతు సామాజిక బాధ్యతగా మండలంలోని సామాజిక సేవ దృక్పథంలో కొనసాగుతున్న వారిని సన్మానించుకోవాలని ఆలోచన చేసిన పసల శ్రీధర్ ఎంతో గొప్ప వారిని వక్తలు కొనియాడారు. అనంతరం విద్యార్థులలో సామర్థ్యాన్ని వెలికితీస్తూ వారికి ఆటలలో అత్యున్నత స్థానాన్ని అందిస్తున్న ఫీజికల్ డైరెక్టర్ సంజీవరాయుడు ని సన్మానిస్తూ 10 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగినది. మండల కేంద్రంలో ని యోగ శిక్షకుడు అయిన గరిడి శివన్న ని సన్మానించి వారు వ్యాయామం చేస్తున్న పెద్ద గరడీకి మరమ్మత్తులు చేయించి బాత్రూం నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.సామాజిక సేవ దృక్పథంతో తమ సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ , ధ్రువ నారాయణ ని సన్మానించి మీ సంస్థకు నా చేతనైన సాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. కోన రోడ్ లో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న వెంకట రాముడు ని సన్మానించి వృద్ధాశ్రమానికి తన చేతనైన సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. గతంలో చందన హై స్కూల్ నందు పనిచేసిన సంజీవరాయుడు ని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతా రామాంజనేయులు అధ్యకత వహించడం జరిగినది. ఎంఈఓ కాశప్ప , రాయల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు, శశిధర్, ఆనంద్, బండారు బాల మొదలైన గ్రామ పెద్దలు,శ్రీనివాసుల యాదవ్, రవికుమార్, నాగన్న, మంజులవాణి, శ్రీదేవి, వారిస్ మొదలగు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.



## రేపు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం..



మాచర్ల ( పల్నాడు జిల్లా )నేటి శుభోదయం సెప్టెంబర్ 1: మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో 02.09.2025 మంగళవారం ఉదయం కరెక్ట్ గా 9 గంటలకు మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్నట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజ్యులు పెద్దలు మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ గారు హాజరై వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తారని తెలిపారు. మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి గారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ముఖ్యంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ అందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మరి మరి ప్రార్థిస్తున్నాం.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### డాక్టర్ ఏ.పున్నయ్య ప్రెసిడెంట్ తెలంగాణయూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూ టా)



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 01(నేటి శుభోదయ): నూతన పెన్షన్ విధానం పేరుతో అధ్యాపకుల,ఉపాధ్యాయ,ఉద్యోగుల జీవితాలను,జీతాలను షేర్ మార్కెట్లో తాకట్టు పెట్టిన ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ( టూ టా ) అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 23-8-2003 నూతన పెన్షన్ విధానాన్ని ప్రతిపాదించి పార్లమెంట్ లో ఆమోదం తెలపకుండానే 1-10-2004 నుండి అమలులోకి తెచ్చింది.ఆయా రాష్ట్రాలు ఈ తీర్మానాన్ని స్వచ్ఛందంగా ఎంచుకొనుటకు కేంద్రం అవకాశం ఇచ్చినప్పటికీ చాలా రాష్ట్రాలు పోటీపడి నూతన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసుకోవడం విచారకరమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరి రావు ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి,ట్రెజరర్ డాక్టర్ అడికే నాగరాజు,ప్రొఫెసర్ రాంబాబు గోపిశెట్టి,డాక్టర్లు పాత నాగరాజు,వాసం చంద్రశేఖర్,మహేందర్ రెడ్డి,రాజేశ్వరి,బాలకిషన్,శిరీష బోయపాటి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడుడాన్స్ బేబీ డాన్స్ పోటీలు

### వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో




నేటి శుభోదయ సెప్టెంబర్ 1బీ పల్నాడు జిల్లా మాచర్ల : వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీ సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 2 తేదీన మంగళవారం డాన్స్ బేబీ డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం,వాసవి దత్ తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ 5 వేలు శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి అందజేస్తారన్నారు. రెండవ బహుమతి రూ3 వేలుప్రతిభ, వికాస్, పల్నాడు జూనియర్ కాలేజీ నిర్వాహకులు, మూడవ బహుమతిరూ2 ఎస్ ఎస్ డెంటల్ నిర్వాహకులు బహుమతులను అందజేయను నట్లు తెలిపారు. కన్సిలేషన్ బహుమతులను ఆర్యవైశ్యసంఘ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ అందజేయన్నట్లు పేర్కొన్నారు. జానపద, కల్చరల్ విభాగాలలో పోటీలు జరుగుతాయి అన్నారు. సోలో డాన్స్, డ్యూయెట్ డ్యాన్స్, గ్రూప్ డాన్స్ విభాగాలలో పోటీలునిర్వహిస్తున్నట్లుతెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఒకటో తేదీ లోపు సీతారామ గణేష్ సేవ కమిటీ నిర్వాహకులకు పేర్లు ఇవ్వాలని కోరారు మరిన్ని వివరాలకు9030428896,9490332454 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## ఉత్సాహంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలు

వర్జీనియా,వాషింగ్టన్ డీసీ, నేటి శుభోదయ ::: ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలు



అమెరికాలోని వర్జీనియాలో ఉత్సాహంగా జరిగాయి. రెండురోజుల పాటు భారీ ఎత్తున వీటిని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు సినీ,రాజకీయ ప్రముఖులతో పాటు సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. మహిళల కోసం ప్రత్యేకంగా అందాల పోటీలు, ముగ్గుల పోటీలతో పాటు సంగీత పోటీలు, చిన్నారుల కోసం మ్యాజిక్ షో నిర్వహించారు. అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు, ఇతర వివరాలతో పొందుపరిచిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ను విజయవంతంగా నడిపిస్తున్న డోనర్లను ప్రత్యేకంగా అభినందించిన నిర్వాహకులు వారి సేవలను కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలకు విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అసోసియేషన్



తరపున పలు ప్రాంతాల్లో సేవలందిస్తున్న వాలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా 2026 కు సంబంధించి అసోసియేషన్ నూతన




కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులు సంఘం అభివృద్ధికి కృషిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, మహాసభల కన్వీనర్ రజనీకాంత్ సంఘని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులందరినీ ఐక్యం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా ఐకమత్యంతో ఉండాలని కోరారు. వివిధ ప్రాంతాల సభ్యులను ఒకచోట చేర్చి సహకార స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యమన్నారు. మున్నూరుకాపు కుటుంబాలను అనుసంధానించి, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ,ప్రోత్సహించడమే సంఘం ప్రధాన ఉద్దేశమని చెప్పుకొచ్చారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ మహాసభలకు విచ్చేసిన తెలుగు రాష్ట్రాల ప్రముఖులకు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, అధ్యక్షుడు వెంకట్ పెద్ది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి స్పాన్సర్లలో ఒకటిగా ఉన్న వేదిక్ మ్యాథ్య్ యాప్




యాజమాన్యానికి గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. క్లిష్టమైన గణిత సమస్యలకు గత కొన్నేళ్ళుగా వేదిక్ మ్యాథ్స్ యాప్ చక్కని పరిష్కారాలు చూపిస్తూ ఆదరణ పొందింది. ఇదిలా ఉంటే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ గాయనీ, గాయకులు ఆలపించిన తెలంగాణ జానపదాల పాటలు అందరినీ ఉర్రూతలూగించాయి.

## లయన్స్ క్లబ్బుల సేవలను విస్తరించడం కోసమే కొత్త క్లబ్బుల ఆవిష్కరణ

### గ్రామస్థాయిలోనూ సేవలందిస్తాం

### ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ



వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో సేవలు మరింత విస్తృతం చేయాలని గ్రామస్థాయిలలో లయన్స్ సేవలు అవసరాలు ఉన్నాయని వారందర అవసరాలు తీర్చే విధంగా నూతన క్లబ్బులను ఏర్పాటు చేస్తున్నామని లయన్స్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ అన్నారు. కొణిజర్ల కళ్యాణ మండపం నందు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చిరామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొణిజర్ల సన్నాహక సమావేశం నందు ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అండగా ఉంటూ వస్తోందని ప్రజల



యొక్క అవసరాలకు ఉపయోగపడే హాస్పిటల్స్ నిర్మాణం లోను లయన్స్ ఇంటర్నేషనల్ ఫండ్ కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అటువంటి అంతర్జాతీయ స్థాయిలో జరిగే సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తేవాలని లయన్స్ క్లబ్ వైరా స్థాపించిన వాటి నుండి నేటి వరకు కొన్ని కోట్ల రూపాయల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేశామని లయన్స్ సేవలు 220 దేశాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. లయన్ ఇంటర్నేషనల్ సేవా మార్గంలో పయనించి పేదలకు నిరుపేదలకు అండగా ఉండి చేయూతను అందించి ముందుకు వెళుతుందని అన్నారు గాట్ అంబాసిడర్ దారా కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చేయలేనటువంటి కొన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు చేస్తున్నారని ప్రతి ఒక్కరు సహకరించాలని వీటితోపాటుగా వివిధ రకాలైనటువంటి సేవ కార్యక్రమాలు పెంపొందించే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు సూచన మేరకు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొణతం శ్రీనివాసరావు, సెక్రటరీగా నరేష్, కోశాధికారిగా సంపత్ ను ఏకగ్రీవంగా సన్నాహక సమావేశంలో ఎన్నుకున్నారు. 23 మంది క్లబ్బు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు మాట్లాడుతూ నన్ను నూతన అధ్యక్షులుగా



ఎన్నుకున్నందుకు వైరా లయన్స్ క్లబ్ నిర్వాహకులకు ముఖ్యంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ , లగడపాటి ప్రభాకర్ రావు, ఉంద్రు శ్యాంబాబు సూచనల మేరకు వారి స్ఫూర్తితోనే కొణిజర్ల లయన్స్ క్లబ్బును సేవా కార్యక్రమాల్లో ముందు ఉంచుతానని వైరా లయన్స్ క్లబ్ బాటలోనే మా క్లబ్ సభ్యులందరూ ముక్తకంఠంతో సేవా కార్యక్రమాలకు చేయూతనందించి నిరుపేదలను పేదలను ఆదుకుంటామని తెలిపారు అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకునే మహిళలకు లయన్స్ క్లబ్ గొడుగులు అన్నవరం కు చెందిన బీద విద్యార్థినికి 10,000 రూపాయల ఆర్థిక సాయం అన్నవరం గ్రామం నుండి తనికెళ్ల ఉన్నత పాఠశాల వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సైకిల్ను అందజేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ ,విజన్ కోఆర్డినేటర్ ఉందు శ్యాంబాబు, రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ తోటకూర శ్రీకాంత్, డాక్టర్ వాసు, అనంతోజు చంద్రశేఖర్, రచ్చ రామకోటయ్య, అనంత రాములు, రమణ, శ్రీరామన అచ్యుత్,



పుల్లయ్య చారి, అప్పారావు, రాయల నాగేశ్వరరావు, ప్రసాదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటలు నమోదు చేయించుకోండి

### -ఎంఏఓ యం. రాధ




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రైతులు తాము సాగు చేసిన పంటలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి యం రాధ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో పంట నమోదు కార్యక్రమం ప్రారంభించబడినదని రైతులందరూ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ యొక్క పంటను నమోదు చేయించుకోవాలన్నారు. అంతే కాకుండా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందని.. వరి, పెసర, పత్తి మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున, రైతులందరూ పంట నమోదును చేయించుకోవాలని ఆమె కోరారు.

## వసతి గృహాల పట్ల ప్రభుత్వం కు చిత్తశుద్ధి లేదు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ వసతి గృహాల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సొడెపొంగు ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. వసతి గృహాల ఆవరణం అంతా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పై అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. విద్యార్థుల కు కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఇంట్లో ఉండే భావన కలిగించేలా సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేని పక్షంలో క్షేత్ర స్థాయిలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల మెస్ చారీలతో పాటు కాస్మోటిక్ చారీలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముక్తవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు పగిడికత్తుల శ్రీకాంత్, వినయ్, విజయ్, సాయి, దీపక్, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబ భవిష్యత్తుకు భరోసా ఎల్ఐసీ

### - కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి




మల్కాజ్గిరి, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ: ప్రతి కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించే సంస్థగా ఎల్ఐసీ నిలుస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించింది" అని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. ఆనంద్ బాగ్‌లోని ఎల్ఐసీ కార్యాలయంలో శనివారం జరిగిన ఎల్ఐసీ 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఇన్సూరెన్స్ వీక్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, "1956లో దేశంలోని 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేసి స్థాపించిన ఎల్ఐసీ, నేడు కోట్లాది ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ప్రతి వ్యక్తి జీవితంలో ఆర్థిక భద్రతకు బలమైన అండగా నిలుస్తోంది. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అనేక ఇన్సూరెన్స్ పాలసీలను రూపొందించి, ప్రతి ఒక్కరి జీవితాన్ని సురక్షితం చేయడమే ఈ సంస్థ ప్రధాన ధ్యేయం" అని వివరించారు. ఈ కార్యక్రమాన్ని బ్రాంచ్ మేనేజర్ బొంతు బిక్కు, అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీమతి భాను ఆధ్వర్యంలో నిర్వహించారు. డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, కస్టమర్లు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు ప్రత్యేక శోభనందించారు. సిబ్బంది మరియు ఏజెంట్లు తమ అనుభవాలను పంచుకుంటూ ఎల్ఐసీ అందిస్తున్న సేవల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి సహా పలువురు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు ఆ ప్రజాస్వామీకం.

### సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్.

### కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను ఆపాలి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 1: యాచారం పి హెచ్ సి పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఆశాలను ఉదయం తెల్లవారుజామునే అరెస్టులుచేసి అక్రమంగా యాచారం, ఫార్మసిటీ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లకు తరలించారు ఈ అక్రమ అరెస్టులను సిఐటియు యాచారం మండలం కన్వీనర్ చందు నాయక్ మాట్లాడుతూ, సిఐటియు యాచారం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.ఆశాల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకుండా వారితో వెట్టి చాకిరి చేయిస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా,అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వారి సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అసెంబ్లీ సమావేశంలో ఆశాల సమస్యలపై చర్చ చేయాలని డిమాండ్ చేస్తున్న,ఆశ వర్కర్లను అర్ధరాత్రి ఇళ్లల్లోకి చొరబడి అరెస్టులు చేయడం అప్రజాస్వామీకం, ఉద్యోగులు కార్మికుల పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే నిర్బంధాలను గురి చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది,ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలనీ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం.

## రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలపై చర్యలు తీసుకోండి

### సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



యాడికి సెప్టెంబర్ 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలు పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జూటూరు మహమ్మద్ రఫీ, వెంకటరాముడు యాదవ్, మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు రేషన్ దుకాణాలలో డీలర్లు ఇష్టానుసారంగా బియ్యం తక్కువ తూకాలు వేస్తూ ప్రజలకు మోసం చేస్తున్నారని కొందరి రేషన్ కార్డు పై 15 బియ్యం కేజీలు వేయాల్సి ఉండగా 12 కేజీలే వేయడం జరుగుతున్నదని, ఇలా ప్రతి రేషన్ కార్డు పై మూడు కేజీలు బియ్యం తక్కువ తూకము వేస్తూ ప్రజలను మోసం చేస్తుండడంతో ఈ విషయమై రేషన్ కార్డుదారులు డీలర్లను అడగగా మాకు ప్రభుత్వ అధికారుల నుండి బియ్యం తక్కువగా సరఫరా చేస్తున్నారని కావున బియ్యం తక్కువ వేయవలసి వస్తుందని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కందిబేళ్లు, జొన్నలు ప్రతి నెల కాకుండా మూడు నెలలకు నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారని అన్నారు. అదేవిధంగా జొన్నలు కేజీ తూకంతో కాకుండా డబ్బాతో కొలిచి వేస్తున్నారని ఈ విధంగా డబ్బాతో కొలిచి వేయడం వలన కిలో జొన్నలకి బదులు 800 గ్రాములు జొన్నలు వస్తున్నాయని అన్నారు. ఇటువంటి మోసపూరిత డీలర్ల పై చర్యలు తీసుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు సక్రమంగా అందేటట్టు చూడాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ మండల సహాయ వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి సిపిఐ నాయకులు గరిడి శివన్న, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## అంకితభావంతో అందించిన సేవలు ప్రశంసనీయం

### కుటుంబ సభ్యులకు, శుభకార్యాలకు స్వల్పంగా దూరమై డ్యూటీకి ప్రాధాన్యతనిచ్చిన రిటైర్డ్ ఎస్ ఐ ఇబ్రహీం సేవలు ఆదర్శప్రాయం

### రిటైర్డ్ ఎస్ ఐ ఇబ్రహీం దంపతులకు ఆర్.పి.వి. ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి దంపతుల ఘన సత్కారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: శాంతి భద్రతల పరిరక్షణలో అంకితభావంతో ప్రజలకు సేవలు అందించిన మా సోదరుడు విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఇబ్రహీం సేవలు ఆదర్శప్రాయమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి.) ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. ఖమ్మం నగరంలోని ఐ.ఎం.ఎ. హాల్లో రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ బ్రాంచ్) సయ్యద్ ఇబ్రహీం దంపతులకు వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కుటుంబ సంతోషాలకు కాస్త దూరమైనప్పటికీ పోలీసు విధులకు అంకితమై పోలీసు సేవే పరమావధిగా భావించి పలువురు పోలీసు అధికారులకు తన సోదరుడు ఇబ్రహీం సేవలు ఆదర్శప్రాయంగా నిలిచాయని ఆయన అన్నారు. తమకుటుంబంలో పోలీసు అధికారులూ ఉన్నారని, అందుకు తమకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. విధి నిర్వహణలో తమ సోదరుడు ఇబ్రహీంకు తన కుటుంబ సభ్యుల సహకారంతోనే తను సబ్ ఇన్స్పెక్టర్ కేటగిరి వరకు వెళ్లగలిగారని, తమ శేష జీవితాన్ని ఆనందోత్సాహాలతో తమ కుటుంబంతో గడిపేందుకు సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సయ్యద్ ఇబ్రహీం ఉద్యోగ విరమణ సత్కార మహోత్సవంలో ఆయన కుటుంబ సభ్యులు, సయ్యద్ ఇబ్రహీం సోదరులు సయ్యద్ బిక్కన్ సాహెబ్ (పెద్దన్నయ్య), జానీ మియా, తమ్ముడు బిక్కన్, కుమారులు శంషుద్దీన్, రహీముద్దీన్, డాక్టర్ మొహీద్ పాషా, ఆసిఫ్ అలీ సాజిద్, పలు విభాగాల ఉద్యోగులు, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర విభాగ ఉద్యోగులు,అధికారులు.పారిశ్రామికవేత్తలు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



యాడికి సెప్టెంబర్ 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన రైతుల కోరికల దినోత్సవం సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అనిగొప్ప,గొప్పమాటలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన అ మాటలుఅన్ని నీటి మూటలుగా మారుతున్నాయి అందువలన రైతులు ప్రతియేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి పెట్టి రైతన్న డిమాండ్లను తక్షణమే అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం 2022ను ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ లు ప్రతి రైతుకు 20 వేల రూపాయలు సాగు సాయం వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఆదినారాయణ యాదవ్, సిపిఐ నాయకులు నబి రసూల్, గరిడీ శివన్న రామ సుబ్బారెడ్డి, సురేష్ వెంకట రమణయ్య, మాబు పీరా, రమేష్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో పక్కనే ఉన్న వృక్షానికి ఢీకొన్ని తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలు చేరిక




రాజేంద్రనగర్,సెప్టెంబర్ 1(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ యూనివర్సిటీ ఆర్చ్ వద్ద రోడ్డు ప్రమాదం..శివరాంపల్లి నుంచి బొగ్గుల లోడుతో వస్తున్న ఆటో డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో పక్కనే ఉన్న వృక్షానికి ఢీకొట్టాడు.దీంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో 108కి సమాచారం ఇచ్చిన స్థానికులు.అనంతరం స్థానిక ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తెలిపారు.

## ప్రజల నుంచి అందే మీ కోసం అర్జీలను పరిష్కరిస్తేనే ఆన్లైన్లో చూపించాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ



మచిలీపట్నం సెప్టెంబర్ 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రజల నుండి అందే మీకోసం అర్జీలను పరిష్కరిస్తేనే పరిష్కారం అయినట్లు ఆన్లైన్లో చూపాలని లేనిపక్షంలో అలా చూపరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనారాయణ, మెప్మా పీడీ సాయిబాబు,,కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతిలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఎంతో ఓపికగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పిలిపించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 139 అర్జీలు స్వీకరించారు. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి: బంటుమిల్లి మండలం కొర్లపాడు గ్రామపంచాయతీ పెదపాండ్రాక గ్రామంలో రీ సర్వే నంబర్ 146/3 లో పంట పొలాలు, చేపల చెరువు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, సంకు నాగరాజు అనే అతను రోడ్డు పుంత పంట కాలువ, మురుగు కాలువను అక్రమంగా పూడ్చి వేసి బోరును, షెడ్డును నిర్మించుకున్నారని, తాము వెళ్తుంటే అడ్డుకుంటున్నారని కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక గ్రామపంచాయతీ పాశ్చాపురం గ్రామ చిన్న సన్నకారు రైతులు మల్లుల కేదారేశ్వర రావు, సుబ్రహ్మణ్యం, ప్రేమ్ కుమార్ తదితరులు తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో గతంలో ఉన్న రోడ్డు మార్జిన్ల లోని ఆక్రమణలనుతొలగించిన తర్వాత డ్రైనేజీ, దాని వెనుక ఉన్న ఖాళీ స్థలం ఆక్రమించుకొని తోపుడుబండ్ల వారు వ్యాపారాలు చేస్తున్నారని ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని, ఎత్తు ఫ్లోరింగ్ చేయడం వల్ల ఇళ్లల్లో కురిసిన వర్షపు నీరు కూడా రోడ్డుపైకి వస్తుందని, రోడ్డు మార్జిన్ ఆక్రమణలను తొలగించి ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మురళీకృష్ణ ఫిర్యాదు చేస్తూ అర్జీ అందజేశారు. మొవ్వ మండలం అవురుపూడి గ్రామపంచాయతీ లో గత నాలుగు సంవత్సరాల నుంచి నీటి సమస్య, వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు సరిగా కల్పించలేదని, సర్పంచు గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, చేపల చెరువులను సొంత మనుషులతో వేలం పాట పాడించి తక్కువ ధరకు కేటాయించుకుంటున్నారని ఫిర్యాదు చేస్తూ విచారణ జరిపి సర్పంచు, సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేస్తూ అవురిపూడి గ్రామ వార్డు సభ్యులు వి నరేష్, ఎం చిన్న వెంకటేశ్వరరావు, లక్ష్మీ నాంచారమ్మ అర్జీ అందజేశారు. మచిలీపట్నం నగరం జలాల్ పేట నరసింహస్వామి గుడి వెనకవైపు ఉన్న నివసిస్తున్న తమకు డ్రైనేజీ లేదని తనతో పాటు ఇంకా నలుగురికి డ్రైనేజీ సమస్య ఉందని మురికి కాలువ లేనందున చాలా ఇబ్బందిగా ఉందని చంటి పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేస్తూ మురికి కాలువ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.మచిలీపట్నానికి చెందిన విశ్రాంత టెలికా ఉద్యోగులు పి నాగ శంకర్రావు మరి కొంతమంది అర్జీ అందజేస్తూ తమకు సంబంధించిన రీ సర్వే నంబర్ 316 బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కోఆపరేటివ్ సొసైటీ కి చెందిన 25.1.1990లో 3 ఎకరాల స్థలమును 29 పాట్లుగా విభజించి టెలికాం ఉద్యోగులకు అమ్మడం జరిగిందని, ఆ లేఔట్ నందు కొంత స్థలము సరిహద్దుల్లో ఉన్న గ్రీన్ సిటీ వారు వెంచర్ నిర్మాణం చేసి ఆక్రమించారని ఫిర్యాదు చేస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. పోరంకి విష్ణుపురం కాలనీకి చెందిన ఆర్ లలిత తాను అద్దె ఇంటిలో ఉంటున్నానని, తన కుమార్తె అఖిల 8 వ తరగతి, కుమారుడు అనంత శ్రీకర్ 7 వ తరగతి చదువుతున్నారని, తన అత్త పింఛను వలన తల్లికి వందనం పథకం ఆపేశారని, హౌస్ హోల్డ్ మ్యాప్ లో తమను తమ అత్త కుటుంబంతో కలిపి చూపినందున ఈ పథకానికి అనర్హులని చెబుతున్నారని, ఆమె ఆదాయంతో తమకు సంబంధం లేదని, తమ సమస్యను పరిష్కరించి తల్లికి వందనం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.అంతకుముందు ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ట తన పదవీకాలంలో అందించిన వైద్య సేవలను గుర్తు చేస్తూ జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, జిల్లా అధికారులు అందరూ కలిసికట్టుగా శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే మీకోసం అర్జీలను ఏ విధంగా పరిష్కరించాలో ఇదివరకే చాలా స్పష్టంగా క్షుణ్ణంగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగిందన్నారు. ఇదే విధంగా ప్రతి జిల్లా అధికారి క్షేత్రస్థాయిలో వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రం పంపాలని సూచించామన్నారు. అయినప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యంగా అర్జీలను పరిష్కరించడం సహించరానిదన్నారు. ప్రజలు ప్రయోజనం పొందకపోయినా పొందినట్లు చూపడం సరైనది కాదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యను లేదా ఆర్థిక ప్రయోజనాన్ని పరిష్కరించిన లేదా మంజూరు చేస్తేనే ప్రయోజనం పొందినట్లుగా చూపాలన్నారు. ఇంకా ప్రయోజనం పొందకపోయినట్లయితే ప్రయోజనం త్వరలో పొందుతారని స్పష్టంగా పేర్కొనాలన్నారు. మీకోసం సమావేశానికి సిపిడిసిఎల్ ఎస్.ఈ. గైర్హాజరవ్వడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో జరిగే మీకోసం కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఎవరైనా రాకుంటే వారి వివరాలు వచ్చే వారం నుండి సమీక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 10 మంది ఉద్యోగులకు మించి పని చేస్తూ ఉంటే అక్కడ తప్పనిసరిగా మహిళల వేధింపు నివారణ చట్టం కింద అంతర్గత కమిటీ ఏర్పాటు చేయాలని, ఇంకా జిల్లాలో 27 ప్రభుత్వ శాఖలలో వెంటనే వారి కార్యాలయాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని పరిశ్రమలు, ప్రైవేటు సంస్థల్లో కూడా ఇదే విధంగా అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈ లు నటరాజు, లోకేష్ ,డీఈఓ పివిజె రామారావు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాదు, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, డిపిఓ జే.అరుణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, జిల్లా మత్స్యశాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐ సి డి ఎస్ పి డి ఎం.ఎన్.రాణి, సర్వే భూ రికార్డుల ఏడి జోషిలా,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ నిర్వాకం:అమాయకుల భూములపై కన్ను,కబ్జా ఆరోపణలు!

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్01(నేటి శుభోదయ): దేశానికి సేవ చేసి,ప్రజల భద్రత కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఆర్మీ జవాన్ల పట్ల ప్రజలకు ఎంతో గౌరవం ఉంటుంది.అయితే,నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం చీంరాజ్ పల్లి గ్రామంలో ఒక రిటైర్డ్ ఆర్మీ జవాన్ భూ కబ్జాకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి.ఈ రిటైర్డ్ జవాన్ తన పలుకుబడిని ఉపయోగించి,అమాయక సామాన్య ప్రజల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### భూ కబ్జా దందా:ప్రజల ఆరోపణలు

నందిపేట్ మండలంలోని చిమ్రాజ్ పల్లి గ్రామంలో నివాసముంటున్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ స్థానిక ప్రజలకు గుబులు రేపుతున్నాడు.ఇక్కడ నివాసముంటున్న కొందరు పేద,మధ్య తరగతి కుటుంబాలు తమకు వారసత్వంగా వచ్చిన,కష్టపడి కొనుక్కున్న భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

### బాధితులు తెలిపిన వివరాల ప్రకారం:

బెదిరింపులు: ఆ రిటైర్డ్ జవాన్ తన ఆర్మీ నేపథ్యాన్ని అడ్డుపెట్టుకొని, "నేను మాజీ సైనికుడిని,నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెబుతున్నారు.



నకిలీ పత్రాలు: కొంతమంది బాధితుల భూములకు సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టించి,ఆ భూమి తనదే అని వాదిస్తున్నాడని ఆరోపణలున్నాయి.

గ్రామ పెద్దల సహాయం: కొందరు స్థానిక నాయకులు,గ్రామ పెద్దలను ప్రభావితం చేసి,ఈ భూ కబ్జా వ్యవహారాలను నడిపిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితమంతా కష్టపడి సంపాదించిన డబ్బుతో స్థలం కొనుగోలు చేసుకుంటే,ఇప్పుడు ఒక మాజీ జవాన్ వచ్చి తమని బెదిరిస్తున్నాడని,దేశాన్ని కాపాడినవారు ఇలాంటి పనులు చేస్తారని కలలో కూడా ఊహించలేదని" బాధితుడు కన్నీరు పెట్టుకున్నాడు.

### అధికారుల నిర్లక్ష్యం?

ఈ భూ కబ్జా వ్యవహారంపై బాధితులు పోలీసులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ,తమకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు.మాజీ సైనికుడు కావడంతో అధికారులు కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి వెనుకాడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు,రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి,బాధితులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.దేశానికి సేవ చేసిన వ్యక్తుల గౌరవం నిలబెట్టేలా ఈ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఐకమై ఐకతాటిపై నడుద్దాం

- ఖమ్మం కార్పొరేషన్ లో సారథినగర్, ప్రకాష్ నగర్ పోలీస్ లైన్, హనుమాన్ నగర్, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో వడివడిగా ఆర్పివి నూతన కమిటీల నియామకాలు
- ప్రకాష్ నగర్, హనుమాన్ నాగర్, వికలాంగుల కాలనీ ప్రాంతంలో జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కు ఘన స్వాగతం
- నూతన కమిటీ నేతలకు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘన సత్కార

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల ఐక్యతను బలోపేతం చేస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం మనమంతా ఏకతాటిపై ఒకే మాటగా, ఒకే బాటగా శాంతి మార్గంలో పయనిద్దామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ధ్యేయమని ఆ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు



సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. తొలుత ఖమ్మం నగరంలోని సారథి నగర్ ప్రకాష్ నగర్ పోలీస్ లైన్, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో నూతన కమిటీల నియామకాలు ఘనంగా జరిగాయి. ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ మస్జిద్ ఏ సిద్ధిఖి ప్రాంతంలో నాయకులు డాక్టర్ నజీరుద్దీన్ , జహీర్ , గులామ్ దస్తగీర్, గౌస్ పాషా, మీరా సాహెబ్, ఖదిరుద్దీన్ ఖాన్, పూల బోకె లతో ఘనంగా స్వాగతం పలికారు. ముస్లిం మైనార్టీ హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీకు సంస్థ విస్తరణ, సంస్థ కార్యక్రమాలలో తమ వంతు భాగస్వామ్యాన్ని కలుపుకొని హక్కుల సాధన కోసం శ్రమిస్తామని పేర్కొంటూ సయ్యద్ సాదిక్ అలికు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలను చైతన్య వంతులుగా చేస్తూ వారిలో. వక్ఫ్ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ తమ హక్కులను సాధించుకునేందుకు శాంతి మార్గంలో సంస్థ కార్యక్రమాలు



ఉంటాయని ఆ దిశగా తమ కార్యచరణ ఉండబోతుందని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో ఆయా మసీదుల ప్రాంతాల వద్ద నూతన కమిటీల నియామకాలు జోరుగా సాగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ బలోపేతం కోసం అనేకమంది ముందుకు వచ్చి తమను భాగస్వాములు చేయాలని కోరడం హర్షణీయమని ఆయన అన్నారు. ముస్లిం మైనార్టీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని భావించేవారికి గాంధేయ మార్గంలో తగిన గుణపాఠం చెప్పేందుకే తమ కార్యచరణను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా సంస్థను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా సంస్థ కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతన కమిటీల నియామకాలలో భాగంగా విద్యార్థి విభాగం, ఖమ్మం టౌన్ కమిటీ, ఖమ్మం నియోజక వర్గ కమిటీ, మేధావుల విభాగ కమిటీ-01 , -02, -03, దీన్ కమిటీ, పలు విభాగాలతో పాటు సంస్థ కమిటీల విస్తరణ ఉంటుందని ఖమ్మం నగరంలో పాండురంగాపురం 2 వ డివిజన్, 4 వ డివిజన్, గొల్లగూడెం, రాజన్నపేట, మోమినాన్, నిజాంపేట, రహమత్ నగర్ ప్రాంతంలలో కమిటీల ఏర్పాటుతో నాయకులలో ఉత్సాహం ఉరకలు వేస్తుందన్నారు. ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో 60 కి 60 డివిజన్లు తమ సంస్థ నూతన కమిటీలు ఉండబోతున్నాయని ఇప్పటికే మూడు జిల్లాల్లో ఆయా గ్రామాలలో ఖమ్మం జిల్లాతో కలుపుకొని 100 కమిటీల ఏర్పాటు అనంతరం ఖమ్మం కార్పొరేషన్ లో ప్రవేశించడం జరిగిందని తెలిపారు. ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం సంక్షేమమే ధ్యేయంగా తమ సంస్థ కార్యక్రమాలు గల్లి నుంచి ఢిల్లీ దాకా శాంతి మార్గంలో సంస్థ కార్యక్రమాల కార్యచరణ సిద్ధమైందని వెల్లడించారు. ఇప్పటికే ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, సూర్యాపేట జిల్లా, నల్గొండ జిల్లాలలో కమిటీల విస్తరణ జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నామని పేర్కొన్నారు.

### ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ ప్రాంత నూతన కమిటీ నియామకం

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎండి గౌస్ పాషా, ఎండి మహబూబ్పాషా, గౌరవ సలహాదారులుగా సయ్యద్ అఫ్సర్, మన్సూర్ అలీ, ఉపాధ్యక్షులుగా మీరా సాహెబ్,సహాయ కార్యదర్శిగా ఎస్ కే నూరుద్దీన్, కోశాధికారిగా రెహానా, ఈసీ సభ్యులుగా మన్సూర్ అలీ, సయ్యద్ అఫ్సర్, సయ్యద్ ఫిరోజ్, ఎస్కే ఆసిఫ్, ఎండి వసీం, ఎండి ఫిరోజ్, ఎండి సల్మాన్, ఎండి షకీల్, ఎండి ఇంతియాజ్, ఎస్ కే జానీ బాబా, సయ్యద్ అబ్బాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఖదీరుద్దీన్ లను నియమించారు.

### సారథి నగర్ నూతన కమిటీ నియామకం

సారథి నగర్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అబ్దుల్ ఖాదర్, గౌస్, గౌరవ సలహాదారులుగా ఎం ఏ ఆర్ ఫారూక్, మీరా సాహెబ్, వీఆర్వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీరా సాహెబ్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ హాది, సహాయ కార్యదర్శిగా ఆరిఫ్, కోశాధికారిగా ముంతాజ్ బేగం, ఈసి సభ్యులుగా జహీర్ బాబా, బాజీ, షమీ,ఫరీద్, నజీర్, అతిర్, శంషుద్దీన్, యూసుఫ్, యాకుబ్ పాషా, అఫ్జల్ , నవీద్ ఖాన్, సలీం, ఖలీం శంషుద్దీన్ నిజాం అజీజ్ బేగ్, లను నియమించారు. నూతన కమిటీ నియామకం పట్ల ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముఖ్య బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్పివి సంస్థ నిజాం పేట అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా, మోమినాన్



అధ్యక్షులు అడ్వకేట్ నూరుల్ హక్, ఆర్.పి.వి. మోమినాన్ కమిటీ గౌరవ సలహాదారులు జనాబ్ సయ్యద్ ఇస్మాయిల్, జనాబ్ హాఫీస్ జాకీ ఉల్లాహ్ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాంపేట ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ - ఎ - ఖుబా మాజీ సదర్ మహమ్మద్, తిరుమలాపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ జనాబ్ జహంగీర్, నేలకొండపల్లి మండలం అధ్యక్షులు సుభాని, రెహమాన్, నాయకులు జహీర్, గులాం దస్తగీర్, అబ్దుల్ సత్తార్, మస్తాన్, ఎండీ.జబ్బార్, తాజుద్దీన్, జానీ, అబ్దుల్, మహబూబ్ అలీ, జమీల్, సాజిద్, రహీం, అల్లాబఖష్, జర్నలిస్ట్ జానిపాషా శుభాకాంక్షలు తెలిపారు.

### 57 వ డివిజన్ హనుమాన్ నగర్ వికలాంగుల కాలనీ నూతన కమిటీ నియామకం

అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ తాజుద్దీన్, షేక్ సైదులు, గౌరవ సలహాదారులుగా గఫూర్, మహమ్మద్ తాజుద్దీన్, రషీద్ మియా, ఉపాధ్యక్షులుగా షేక్ తాజుద్దీన్, సహాయ కార్యదర్శిగా ఖాసీం, కోశాధికారిగా ఉమేరా జానిపాషా, ఈసీ సభ్యులుగా మస్తాన్, రఫీ, బబ్బులు అర్షద్, సిలార్ పాషా, దస్తగిరి సాహెబ్, పుల్లు సాహెబ్ నాసర్ మౌలా సాహెబ్ బడే మియాలు నియమితులయ్యారు.

## నానో యూరియా ను రైతులు పెద్ద ఎత్తున వినియోగించాలి

### యూరియా కంపెనీతో మాట్లాడి ప్రజలకు ధర తగ్గింపు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ -01(నేటి శుభోదయ) : యూరియా కొరత ఉన్న నేపథ్యంలో వానాకాలం సీజన్ లో రైతులు నానో యూరియా ను పెద్ద ఎత్తున వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సౌకర్యార్థంగా ఉండేందుకు యూరియా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ధర రూ.250 ఉన్న యూరియాను రూ.150 రూపాయలకే ఇప్పించేలా (సుమారు 75 రూపాయలు తగ్గింపు) చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వము యూరియా బస్తాలు అధికంగా సరఫరా చేసినప్పటికీ కొంత మంది రైతులు ముందస్తు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల్ల యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు.యూరియా బస్తాలు వేసేటప్పుడు పొలం బురద పదును ఉండాలని, కాని అందరు అందరి రైతులు పొలంలో నీరు ఉన్నప్పుడే యూరియా చల్లుతున్నారని, ఇలా చల్లడం వలన, ముఖ్యకు నత్రజని పోషకం అందక పోవడం తో ఇక రైతు విపరీతమైన డోస్ పెంచి వాడుతున్నారని కలెక్టర్ తెలిపారు. వరిలో ఒక ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాలు వాడుతున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన విషయమని అన్నారు. యూరియాను అందరూ అధిక మొత్తంలో వాడడం ముందస్తుగా కొనుగోలు చేసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూరియా కొరత సమస్య పరిష్కారానికి ఉత్తమమైన మార్గమే నానో యూరియా( ద్రావ రూపంలో ఉంటుంది )వాడకమని, దీన్ని పంట పై బాగా ఆకులు తడిసేటట్లుగా పిచికారి చేస్తే సరిపోతుందని, చేతి పంపు /పవర్ స్ప్రేయర్ తో గాని డ్రోన్ తో గాని పిచ్చికారి చేసుకోవచ్చు మెల్లగా ఎక్కువ రోజులు పని చేసి అధిక దిగుబడులు ఇస్తుందని అన్నారు. వరిలో రెండో డోసు, మూడో డోసు కొరకు ఈ నానో యూరియా వాడి మంచి ఫలితాలు పొందవచ్చని, జిల్లాలో ప్రభుత్వ చొరవతో ఇట్టి నానో యూరియా 500 ఎంఎల్ బాటిల్లు 150 రూపాయలకే లభిస్తుందని, కావున ఇఫ్కో నానో యూరియా వాడి అధిక దిగుబడులు పొందాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి!



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్01(నేటి శుభోదయ): భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని,ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు,అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ధర్పల్లి మండలం వాడి గ్రామాన్ని పరిశీలించారు.అక్కడ ప్రజల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని వారు తెలిపారు.హొన్నాజీపేట్ ముత్యాల చెరువు కట్ట తెగిపోవడంతో వాడి గ్రామ బస్టాండ్,ప్రభుత్వ పాఠశాల,వరద ఉధృతి తీవ్రమై బీరప్ప తండలో ప్రధానమైన రహదారులు దెబ్బతిన్నాయని తెలిపారు.తెగిపోయిన చెరువులను పునరుద్ధరించాలని,విరిగిపోయిన కరెంటు స్తంభాలు యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని వారు డిమాండ్ చేశారు.దాసు,వేల్పూర్ భూమయ్య,బాలయ్యలు ప్రజలతో మాట్లాడినారు,ప్రజలు మాట్లాడుతూ మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని మా ఇల్లు పంట పొలాలు వరదలలో మునిగిపోయాయని స్థానికులు తమ ఆవేదనను తెలియజేశారు. దెబ్బతిన్న వ్యవసాయ పంటలకు ఎకరానికి 25000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు బాధితులకు అండగా నిలిచి మనోధైర్యాన్ని అందివ్వలని కోరారు.కూలిపోయిన పేదల ఇళ్లకు నష్టపరిహారాన్ని ఇప్పించాలని,ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకము ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ కి కోరారు.ధర్పల్లి మండలంలో గ్రామాలను,తండాలను సందర్శించిన బృందంలో న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య,ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి జెపి గంగాధర్,ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి కారల్ మార్క్స్ నాయకులు నిమ్మల భూమేశ్వర్,పిట్ల ఎల్లయ్య,నర్సాగౌడ్,రమేష్ గౌడ్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## హాల్‌మార్క్ విసినియా అపార్ట్‌మెంట్‌లో లడ్డు వేలం పాటలో 4,20,000లకు ఆలూరి జైపాల్ రెడ్డి కైవసం





రాజేంద్రనగర్,సెప్టెంబరు1(నేటి శుభోదయ): గత ఆదివారం సాయంత్రం హాల్‌మార్క్ విసినియా అపార్ట్‌మెంట్‌లో జరిగిన స్వామివారి లడ్డు వేలం పాటలో రూ.4,20,000లకు లడ్డూను సొంతం చేసుకున్న ఆలూరి జైపాల్ రెడ్డికి వినాయక చవితి నిర్వాహకులు,అపార్ట్‌మెంట్ వాసులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలూరి జైపాల్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని అందరూ అభిలషించారు.

## తెలంగాణ తల్లికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### మాజీ ఎమ్మెల్యే లు పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి

### గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్




పెద్దపల్లి, సెప్టెంబర్-01 (నేటిశుభోదయ): తెలంగాణ తల్లి కి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు పుట్ట మధూకర్, దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్. కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులోనీ పార్వతి బ్యారేజ్ నుంచి జలాలు తీసుకువచ్చి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి పెద్దఎత్తున ర్యాలీ గా వెళ్ళి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు పుట్ట మధూకర్, దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్. ఈ కార్యక్రమం లో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గన్నవరం ఎమ్మెల్యే, విప్ యార్లగడ్డ వెంకట్రావు హితవు

## అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోతారని అనుమానం

# జగన్ నీ వైఖరి మార్చుకో



విజయవాడ, సెప్టెంబర్ 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడుని చూసి జగన్మోహన్ రెడ్డి తన వైఖరి ని మార్చుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నెహ్రు నగర్ లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంటు రహదారి, సీసీ డ్రైన్లను మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో కలసి యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ



మొదటిసారి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలపాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో సైతం 15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపార్టీ ఎమ్మెల్యేల అవమానాలను సైతం భరిస్తూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల పక్షాన నిలబడ్డారని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అంటూ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ప్రగల్భాలు పలకగా ఆయన పాలనతో విసుగెత్తిపోయిన ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. వైసీపీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే వారంతా అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అందరు హాజరు కావాలని యార్లగడ్డ కోరారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారేమోనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలన దక్షతతో రాష్ట్రంలో సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 35 వేల కోట్లు ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన చంద్రబాబు ఇప్పుడు బడ్జెట్ 3.60లక్షలకోట్లుకు చేర్చి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది విజయవాడ సింగ్ నగర్ లో బుడమేరు వరదలు వచ్చినప్పుడు టిడిపి ఎమ్మెల్యేలు అందరూ వరద సహాయ చర్యలు పాల్గొంటే వైసీపీ నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసిన ఒక్కరు కూడా కనీసం ప్రజలను పలకరించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. పది రోజులు పాటు ఎమ్మెల్యేలు అందరూ వరద సహాయ చర్యలు పాల్గొన్నారని ఆనాటి దినపత్రికలు మీడియా చానల్స్ చూస్తే విషయం అవగతమవుతుందని తెలిపారు. అధికారం పోవడంతో వైసిపి నాయకులు ఆకులు చావాకులు పేలుతున్నారని వారు నోటిని అదుపులో పెట్టుకోకపోతే ఈసారి సింగల్ డిజిట్ కే పరిమితం కాక తప్పదని ఈ సందర్భంగా యార్లగడ్డ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గూడపాటి తులసి మోహన్,దయ్యాల రాజేశ్వరరావు టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బండి వెంకట్రావు, మానేపూడి సాంబశివరావు, యోగేంద్ర, మాదల నాని బాబు, గండికోట సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో ఎండి ఆరిఫ్ అన్నదాన వితరణ

### కులమతాలకు అతీతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకుడు ఎం డి ఆరీఫ్

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఓ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి.



నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం లోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ వర సిద్ధి వినాయక స్వామి వారి దగ్గర అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించాలని. బిసి కాలనీ లోని రెండవ వార్డు ప్రజలు బిజెపి నాయకుడు ఎం డి,ఆరీఫ్.కు తెలియజేయటం తో వారి కోరిక మేరకు కులమతాలకు అతీతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన ఎం డి, ఆరీఫ్.కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులకు అన్న ప్రసాదం అందించారు.అనంతరం తల్లోజు ఆచారి ని శాలువాతో ఘనంగా సత్కరించిన ఆరీఫ్.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్. బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి.సాదక్ అల్లీ. బొడ్డు పల్లి వెంకటయ్య.మల్లేష్ గౌడ్. సుదర్శన్ ముదిరాజ్.శానమోని పాండు. బక్కి కుమార్,నీలకంఠ పాండు.పద్మ అనీల్.శేఖర చారి.శేఖర్ రెడ్డి. బూత్ అధ్యక్షులు.కల్వకోలు యాదగిరి.సి ఎహ్ రాము.బిజెపి నాయకులు రాఘవెందర్ గౌడ్.శ్రీశైలం.బి రవి.ఆంజనేయులు.కమిటీ సభ్యులు. నీరడి పాండు.తిరుపతయ్య .శ్రీను సత్యం.రమేష్.శ్రీకాంత్.శేఖర్. ఆంజనేయులు.శ్రీ ఆంజనేయ భక్త బృందం కమిటీ సభ్యులు. గ్రామ పెద్దలు,మహిళలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

### పేద,మధ్యతరగతి విద్యార్థులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్01(నేటి శుభోదయ): పి డి ఎఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిజామాబాదులో చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్,డాక్టర్ కర్క గణేష్ లు మాట్లాడుతూ, పేద మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారానే తమ ఉన్నత చదువులు చదువుతున్నారన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్,ఎస్ఎంఎచ్ హాస్టల్ బకాయిలు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఎస్ఎంహెచ్ హాస్టల్ లో సొంత వసతి గృహాలు లేకపోవడం దాదాపు 70 ఏళ్ల క్రితం నిర్మించిన వసతి గృహాలు కూలిపోయే పరిస్థితుల్లో ఉండడం,విద్యార్థులు తమ




ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉండడం జరుగుతుందన్నారు. వెంటనే సొంత వసతి గృహ భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. బాలుర విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అమలు చేయాలన్నారు.మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం లేదని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యన భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఐఐటి,నీట్ కోచింగ్ ప్రభుత్వమే ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు.డిచ్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల,హొటల్ మేనేజ్మెంట్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు కబ్జా అవుతున్నాయని,వెంటనే ప్రతి పాఠశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించాలన్నారు.ప్రైవేటు పాఠశాలలో,కళాశాలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు.ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. అషూర్,ఎల్.అనిల్,జిల్లా కోశాధికారి నిఖిల్,జిల్లా నాయకులు నసీర్,వైష్ణవి,వినోద్,సృజన్, శ్రావణి,దివ్య,సంతోష్, నాగేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో కవితకు భారీ ఎత్తున స్వాగతం




రాజేంద్ర నగర్,సెప్టెంబర్1(నేటి శుభోదయ):ఇటీవల తన కుమారుడి ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లిన ఎమ్మెల్సీ కవిత తిరుగు ప్రయాణమై సోమవారం మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు.ఆమెను రిసీవ్ చేసుకునేందుకు వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా జై కవితక్క అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఆమెను మాట్లాడాలని మీడియా కోరగా..సాయంత్రం మాట్లాడుతా'నని జై తెలంగాణ అంటూ నినాదించి ఎయిర్పోర్టు నుంచి బయలుదేరి హైదరాబాద్లోని తన నివాసానికి కవిత వెళ్లిపోయారు.

## యూరియా కోసం రైతన్నల కన్నెర్ర

### పీఏసీఎస్ చైర్మెన్ దిగ్బంధం

### కేశంపేట పంచాయతీ కార్యాలయం ముందు హంగామా



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం కన్నెర్ర చేశారు. సోమవారం ఉదయం కేశంపేట మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు స్లిప్పుల కోసం కేశంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. యూరియా తక్కువగా ఉండి రైతుల అధికంగా రావడంతో అక్కడ కొద్దిసేపు గలాట ఏర్పడింది. రైతు వద్దకు చేరుకున్న పిఎసిఎస్ చైర్మన్ గంద్ర జగదీశ్వర్ గౌడ్ ను రైతులు చుట్టుముట్టారు. మండల వ్యవసాయ అధికారి శిరీష అక్కడికి చేరుకొని యూరియా అందరికీ అందుబాటులో ఉందని ఎవరు గలాట చేయవద్దని కోరడంతో రైతులు ఆగ్రహించారు. యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతోనే ఉదయమే క్యూలైన్ల కోసం వేచి ఉన్నామని మహిళలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని గ్రహించిన మండల వ్యవసాయ అధికారి శిరీష జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్లో సమాచారం తెలియజేశారు. త్వరలోనే మండలానికి యూరియాను అందిస్తానని జిల్లా అధికారి హామీ ఇచ్చినట్టు మండల వ్యవసాయ అధికారి శిరీష రైతులకు తెలిపారు. అనంతరం స్లిప్పుల కోసం రైతులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు.



## మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాలలో పోలీసులు డాగ్ స్క్వాడ్తో తనిఖీలు

### ఎస్ఐ విశ్వనాథరెడ్డి.






రాజేంద్ర నగర్,సెప్టెంబర్1 (నేటి శుభోదయ):వినాయక నిమజ్జనం సమయం ఆసన్న పడుతున్న తరుణంలో ఇంటెలిజెంట్ ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ విశ్వనాథరెడ్డి తెలిపారు.సోమవారం గణేష్ మండపాలలో మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ విశ్వనాథరెడ్డి బృందంతో కలసి నిమ్మర తనిఖీలు చేయడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాటేదాన్, టీఎన్జీవోస్ కాలనీ,మధుభన్ కాలనీ,గణేష్ నగర్,వివిధ ప్రాంతాలలో ఉన్న వినాయక మండపాలలో పోలీస్ బృందం,డాగ్ తనిఖీ చేయడం జరిగినదన్నారు. అంతేకాకుండా అనుకోకుండా అకంగిక శక్తులు పేలుళ్లకు పాల్పడితే ఘోర ప్రమాదం జరిగే ప్రమాదం ఉన్నందున అన్ని వినాయకుల మండపాలలో తనిఖీలు చేయడం జరిగిందని ఆయన సూచించారు.అంతేకాకుండా వినాయక మండపాల నిర్వాకులు దుష్టశక్తులు టచ్ ఆడుతున్న అనుమానం వస్తే మాకు ముందస్తు సమాచారం చేరవేయాలని ఆయన నిర్వాహకులకు తెలిపారు.దీంతోపాటు వినాయక మండపంలో తప్పనిసరిగా నిర్వాహకులు రాత్రిపూట మేలుకొని ఉండాలని ఆయన సూచించారు.







నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయ భాస్కర్



మంథని / పెద్దపల్లి, సెప్టెంబర్-01, నేటిశుభోదయ : పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ



బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె విజయభాస్కర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# సంతాన గణపతి అలంకరణలో గణనాథుడు



మాచర్ల ఆర్సి ఇంచార్జి నేటి శుభోదయ1 సెప్టెంబర్ పల్నాడు జిల్లా మాచర్ల: మాచర్ల. స్థానిక సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడు నకు ప్రతిరోజు ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. ఆరవరోజు సోమవారం ఘన నాథుడు నకు సంతాన గణపతి గా అలంకరించారు. సంతాన గణపతి ను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన మ్యాజిక్ షో చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తినపాటి వాసవి దత్, నాగరాజు, భార్గవ, చంద్రపట్లసాయి, లక్ష్మణ కుమార్, పులకా సాయి, ఓరుగంటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా

# వాసిరెడ్డి ఏకగ్రీవం ఎన్నిక





ఏన్కూర్, నేటి శుభోదయం: భారత రాష్ట్ర సమితి నూతన మండల కమిటీ ఎన్నికలు సోమవారం మండలంలోని కమ్మవారి కల్యాణ మండపం నందు మాజీ జడ్పిటిసి సభ్యురాలు బాదావత్ బుజ్జి అధ్యక్షతన నిర్వహించారు.ఏన్కూరు మండల మాజీ ఎంపీటీసి సభ్యుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావును మండల అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా అజ్మీరా నరసింహారావు (రైలు), గౌరవ సలహాదారునిగా బాదావత్ బాలాజీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.....పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాల్ గ్రామపంచాయతీ ఆత్మనిర్బన్ అవార్డు ఎక్స్పోజర్ విజిట్




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 1: యాచారం మండల పరిధిలోని మాల్



కేంద్రంలో ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి, ప్రజా ప్రతినిధులు, అధికారులు మాల్ లో ఆత్మనిర్భన్ పంచాయతి అవార్డు వచ్చిన సందర్భంలో సందర్శన నిమిత్తం రావడం జరిగింది,వారికి గ్రామపంచాయతీ యొక్క పరిపాలన ,టాక్స్ కలెక్షన్, ఎక్స్పెండిచర్ ,పశువుల సంత నిర్వహణ గ్రామపంచాయతీ రికార్డులు మీద అవగాహన ఇవ్వడం జరిగింది,అదేవిధంగా పల్లె ప్రకృతి వనం,పశువుల సంత జరిగే స్థలం చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐ పి ఆర్ డి నుండి అధికారులు కె.అనిల్ కుమార్, సెంట్రల్ ఎడ్ సిడిపిఏ స్మిత , డి ఎల్ పి ఓ, టీజీ పిఆర్డి, ఎంపీడీవో, ఎంపీఓ, పిఎస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి

## ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 01(నేటి శుభోదయ) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తన అనుమతి



తీసుకుని,తమ కింది స్థాయి అధికారిని ప్రజావాణికి పంపాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు.సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్,కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.74 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు.ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కాకూడదని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ,త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డీపీఓ శ్రీనివాస్ రావు,మెప్మా పీ.డీ రాజేందర్,ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

## వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్-01 (నేటి శుభోదయ) : వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ



ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మధ్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని అన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ... నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపిలు,సంబంధితశాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు గాను కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సంబరాలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 01:(నేటి శుభోదయ): అసెంబ్లీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ భవన్ నందు నూడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకొని టపాసులు పేల్చి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్



వరకు భారత్ జోడో పాదయాత్ర చేస్తూ సందర్భంలో 'జిత్నా ఆబాది ఉత్న ఇస్సా' అని నినాదంతో ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో జనగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకొని ఆ నిర్ణయం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని. ఇది ఎంతో ఆనందకర విషయమని బీసీలకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగులు వేస్తుందని,స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఎన్నడు లేని విధంగా చారిత్రాత్మకంగా నిర్ణయం తీసుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నరేష్ జాదవ్ అన్నారు.అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందాలని చెప్పినా కార్గే మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు అందరు కలిసి ఏలాగైన రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని కంకణబద్ధమైన నిర్ణయంతో ముందుకు సాగుతున్నారని, కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరుతామని నరేష్ జాదవ్ అన్నారు.కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరు గ్యారెంటీ అమలు విషయాలను గాని బీసీలకు ఇస్తున్న 42% రిజర్వేషన్లు గాని ప్రజలకు వివరించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా నూడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం తీసుకోవడం అనేది ఎంతో ఆనందకర విషయం అని దీనివల్ల బీసీలకు న్యాయం జరుగుతుంది అని ఆయన అన్నారు.గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉన్న దానిని బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 22 శాతానికి తగ్గించడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయాన్ని టిఆర్ఎస్,బిజెపిలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆయన అన్నారు.రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సహచర మంత్రి వర్గానికి,అదేవిధంగా నిరంతరం బీసీ రిజర్వేషన్ పైన చర్చలు జరుపుతూ ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వర్డ్ చైర్మన్ జావిద్ అక్రమ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేంద్ర గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జెండా గుడి చైర్మన్ ప్రమోద్,శంభో గుడి చైర్మన్ బింగి మధుసూదన్,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు విక్కీ యాదవ్,నగర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ప్రీతం,ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,అవిన్,శోభన్,నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే,కలెక్టర్

## నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన రోడ్ల పరిశీలన

## నష్టం వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులకు ఆదేశం

## అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత రైతులకు వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 01(నేటి శుభోదయ) : జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన బోధన్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత



ప్రాంతాల్లో సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు.గోదావరి ఉద్ధృతి వల్ల నవీపేట్ మండలం యంచ,అల్జాపూర్, మిట్టాపూర్, కోస్లీ తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రవాహం దాటికి కొట్టుకుపోయిన పంచాయతీరాజ్,ఆర్ అండ్ బీ రోడ్లు,పడిపోయిన విద్యుత్ స్తంభాలు,ధ్వంసమైన ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటిని పరిశీలించారు.వరద నీటిలో మునిగి ఇసుక మేటలు వేసిన వరి,మొక్కజొన్న,సోయా,పసుపు పంటలను పరిశీలించారు.కోస్లీ పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని గమనించారు. వరదల వల్ల వాటిల్లిన నష్టం గురించి,ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాధిత రైతులు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే,కలెక్టర్లకు పరిస్థితి తీవ్రతను వివరిస్తూ ఆవేదన వెలిబుచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాధిత రైతులు,ప్రజలకు ధైర్యంగా ఉండాలని సూచించారు.వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసిన కారణంగా శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తి గోదావరి పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అన్నారు.నాలుగు రోజులుగా వరి పైరు,ఇతర పంటలు నీట మునిగి ఉండడం వల్ల చేతికందే పరిస్థితి లేకుండాపోయిందని అన్నారు.సమగ్ర వివరాలతో కూడిన పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని, బాధితులకు పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు.కాగా వరదల వల్ల వాటిల్లిన పంట నష్టం వివరాలను ఒక్క ఎకరం కూడా తప్పిపోకుండా పక్కాగా



సేకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు.దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేసి,రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు.ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ,ప్రజలకు అండగా నిలవాలని హితవు పలికారు. కాగా వరద తాకిడికి గురైన పంటల విషయంలో వ్యవసాయ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ,పంటలను



కాపాడుకునే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# జై జై గణేశా... బై బై విఘ్నేశా

## ఆదర్శలో మట్టి వినాయకుడికి ఘనంగా నిమజ్జనం





కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో ఘనంగా మట్టి వినాయకుడికి నిమజ్జనం సందర్భంగా బి వెంకట్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడు దగ్గర ఉన్న లడ్డును వేలం పాట వేయగా పదవ తరగతి విద్యార్థి సాయి చరణ్ 6 వేల 100 రుపాయలకు వేలంలో పొందారు. అనంతరం బాలాబాలికలచే ఉట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో, కొలాంటం నృత్యాల చేశారు.వినాయక మండపం నామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కోరిన కోరిక నెరవేరుస్తారని విఘ్నేశ్వరుడు తమ తల్లిదండ్రులే మొదటి గురువుగా భావించి లోకాలకు ఘన అధ్యక్షుడు అయ్యాడని అది మనం మరువకూడదని తెలిపారు. మట్టి వినాయకుడు ప్రతిష్ఠించినట్లయితే పర్యావరణాన్ని మన వంతుగా కాపాడినట్లుగా అవుతుందని అన్నారు.అనంతరం మట్టి వినాయకుని గ్రామ పురవీధుల గుండా , డప్పుల సప్పులతో ఊరేగించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కృష్ణ, శ్రీశైలం, శ్రీధర్, నర్మదా, అన్నపూర్ణ, స్వాతి, స్పందన, సాయిరూప, మానెమ్మ, మౌనిక, అతియ, నిర్మల, లక్ష్మీ ప్రసన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు .

## రేపల్లెవాడ -నాచారం గ్రామ ల రాకపోకలు బంద్





ఏన్కూరు ,నేటి శుభోదయం:: ఏన్కూరు మండల వ్యాప్తంగా గత ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు రేపల్లె వాడ-నాచారం సమీపంలో లోతు వాగు పొంగి పొర్లుతున్నాయి. దీంతోరాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా జన్నారం- అంజనాపురం వాగు పొంగి పొర్లుతుండటంతో జనజీవనం స్తంభించిపోయింది. భారీ వర్షపాతం మండలంలో నమోదు కావడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి పంట పొలాలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వరద నష్టంపై వివరాలు సమర్పించండి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్: సెప్టెంబర్ 01(నేటి శు భోదయ): ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాటిల్లిన నష్టాలపై సమగ్ర వివరాలతో తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,సీతక్క,తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వివిధ విభాగాల ఉన్నతాధికారులతో భారీ వర్షాలు,వరద సహాయం పైన సెక్రటేరియట్ నుండి సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు,ఎస్పీలతో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.వరద ప్రభావానికి గురైన జిల్లాలలో నెలకొని ఉన్న పరిస్థితి గురించి కలెక్టర్లను వాకబు చేశారు.తక్షణ సహాయక చర్యల కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు.విపత్తు సహాయ నిధిని కూడా ఆయా అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు.వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు.రాబోయే రోజుల్లోనూ మరో నెల రోజుల వరకు ఇదే రీతిలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా కలెక్టర్,ఎస్పీలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని,సహాయక చర్యలు ముమ్మరంగా జరిగేలా చూడాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## సిఎం పి ఎ జైపాల్ రెడ్డి ని పరామర్శించిన

### రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 1(నేటి శు భోదయ): తెలంగాణ రాష్ట్రా ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రా రెడ్డి గత నెల 22న మరణించడంతో వారి కుటుంబనికి నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించిన,ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.సోమవారం రామచంద్ర రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్,మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి,వేణు యాదవ్ ఉన్నారు.

## ప్రశాంత్ కాలనీలో ఘనంగా వినాయక ఉత్సవాలు

### చూపరులను అబ్బురపరిచిన చిన్నారుల కళానృత్యాలు

### వినాయక ఉత్సవాలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు





రాజేంద్ర నగర్,సెప్టెంబర్ 1(నేటి శు భోదయ): శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో పొదుపు సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా వినాయక మండపం వద్ద పొదుపు సంఘం పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుడి పూజలు నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అదే విధంగా చిన్నారులతో కళా కారిని అరుంధతి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు జరిగాయి. భరతనాట్యం, కూచిపూడి, వెస్ట్రన్ డాన్స్,జానపద పాటలకు చిన్నారులు పలువురిని అబ్బురుపరిచేలా కళా నృత్యాలు చేశారు.అదే విధంగా భజన భక్తి పాటలతో భక్తులను





అలరించారు.ముందుగా పలువురు బిజెపి నాయకులు వినాయకుని పూజలు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆర్.కమలేష్ కుమార్.కార్యదర్శులు ఎన్.శేఖర్,సిద్ధం శ్రీనివాస్, డి.ఆంజనేయులు,పి రమాకాంత్,మల్లేష్,కే శ్రీనివాస్,పి శివ,నరసింహ కాలనీ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# విచారణ చేపట్టి న్యాయం చేయండి తాహసిల్దార్ సారు....

### ఓ జర్నలిస్టు ఆవేదన వ్యక్తం చేశారు..!!

నేటి శుభోదయ 1 సెప్టెంబర్ పలనాడు జిల్లా మాచర్ల: పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని లెప్రసీ కాలనీ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 1058లో మాచర్ల బాలమ్మ భర్త కోటయ్య అలియాస్ ముత్తయ్య పేరుతో 50 సెంట్లు భూమిని మాచర్ల రాజారత్నం తండ్రి పిచ్చయ్య పేరుతో ఉన్న 50 సెంట్లు భూమిని 1బి అడంగల్ లోకి ఆన్లైన్ ద్వారా ఎక్కించాలని అలాగే పట్టాదార్ పాస్ బుక్ ఇప్పించాలని మాచర్ల తాహసిల్దార్ బందెల కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం మాచర్ల రాజారత్నం మాట్లాడుతూ మా నాయనమ్మ గారైన మాచర్ల బాలమ్మ భర్త కోటయ్య అలియాస్



ముత్తయ్య, పేరుతో సర్వేనెంబర్ 1058, పూర్తి విస్తీర్ణం 91 సెంట్లు ఉండగా ఇందులో మా నాయనమ్మ గారైన మాచర్ల బాలమ్మ పేరుతో ఉన్న 50 సెంట్లు భూమిలో కొందరు అన్యాక్రాంతంగా పట్టాదార్ పుస్తకాలు చేపించుకున్నారని పలు ఆరోపణలు చేశారు

ఏదేమైనా న్యాయ పోరాటానికి నేను సిద్ధం అన్నారు,

మాచర్ల పట్టణంలో ఒకరి భూమి మరొకరు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు వీలునామా పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ కాలం ఎల్లతీస్తున్నారు, ముఖ్యంగా మాచర్ల లో మీ భూమి మీకు ఉన్నదా లేదా కబ్జా కోరల్లో చిక్కుకుందా..? గతంలో పనిచేసిన విశ్రాంతి తాసిల్దారులపై ప్రోజరీ సంతకాలు నకిలీ స్టాంపులు అనేక అంశాలు వెలుగు చూశాయి, ప్రతి ఒక్కరు ఈ సమస్య ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే సమస్య తీవ్రస్థాయిలో తీరం దాటిందని అర్థం చేసుకోవాలి

# నానో యూరియాతో గుళికల యూరియాకు చెక్

### యాచారం మండలం వ్యవసాయ అధికారి రవినాథ్.

### దిగుబడిలో 8 శాతం అధికంగా వచ్చే అవకాశం.

### కాలుష్యాన్ని తగ్గించి దిగుబడిని పెంచుతుంది.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 1: యాచారం మండల కేంద్రంలో యూరియా, నానో డి ఎ పిమీద రైతులకు అవగాహన సందర్భంగా యాచారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్ తెలియచేయునది, లిక్విడ్ నానో యూరియాతో గుళికల యూరియాకు చెక్ అన్ని పంటలకు వాడచ్చు, అర లీటరు నానో యూరియా.. బస్తా యూరియాతో సమానం పంటల దిగుబడిలో 8 శాతం అధికంగా వచ్చే చాన్స్. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది. పంట వేసిన



తర్వాత పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. యూరియా బస్తా రేటు రూ.267 కాగా, అర లీటర్ నానో యూరియా రూ.225కు లభిస్తుంది. ఇది ఎకరం పంటకు సరిపోతుంది. ఐదేండ్ల కింద 94 రకాల పంటలపై 11 వేల ఫీల్డ్ ట్రయల్స్ ద్వారా నానో యూరియాను పరీక్షించారు. దీని వాడడం వల్ల సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఐకార్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్టడీల్లోనూ ఇవే ఫలితాలు వచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా నానో యూరియాను 1985లో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో చేర్చింది. ఇక నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25-నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాలుష్యాన్ని తగ్గించి, దిగుబడిని పెంచుతుంది,45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చును. మంచి దిగుబడి వస్తుంది నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, ప్రత్తి, జొన్న , కంది, పండ్ల, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తున్నాయి. కావున అందరూ రైతులు లిక్విడ్ నానో యూరియా, నానో డి ఏ పి లను వాడ గలరు.

## విదేశాలకు వెల్జాల్ లోకేష్ గౌడ్

### ఉన్నత చదువు కోసం విదేశాలకు వెళ్తున్న తిరుమణీ లోకేష్ గౌడ్ ను సన్మానించిన వెల్జల్ కాంగ్రెస్ నాయకులు



నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామ వాస్తవ్యులు మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష్ణవేణి, కృష్ణయ్య గౌడ్ దంపతుల చిన్న కుమారుడు తిరుమణి లోకేష్ గౌడ్ ఉన్నత చదువుల కోసం ఆస్ట్రేలియా వెళు తున్నందున బియన్ రెడ్డి (అల్మాస్ గూడ) లో కుటుంబ సభ్యులు మేనమామ ఇంటికి వెళ్లి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన, వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బి.నర్సింలు, ఎంఏ అజీజ్,వద్దే రాజు,చింతకాయల లక్ష్మణ్,ముదిరాజ్,పులిజాల విష్ణు,ఈ సందర్భంగా లోకేష్ ను విదేశాల్లో మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుండి 07 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,




సోమవారం నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., తెలియజేశారు.ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 07 ఫిర్యాదు లను స్వీకరించారు.

## పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని

### కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 01:(నేటి శుభోదయ): టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని,నిజామాబాద్ జిల్లా ఐ డి ఓ సి కార్యాలయం ముందు,సీపీఎస్ భూతాన్ని అంతం చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల టీషర్టు,నల్ల బ్యాడ్జీలు ధరించి,ఎంప్లాయిస్ జేఏసీ నందు గల భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు,మహిళా ఉద్యోగ సోదరీమణులందరూ కలిసి సామూహికంగా నిరసన కార్యక్రమాలు చేపట్టటం జరిగింది.అనంతరం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ టి సి కళ్యాణ మండపం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు ఏర్పాటుచేసిన పాత పెన్షన్ సాధన పోరాట సభ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా పక్షాన 400 మందికి పైగా ఉద్యోగ సంఘ నాయకులు,ఉద్యోగులు తరలి,ఉద్యోగుల హక్కుల సాధన కొరకై,ఉద్యోగుల డిమాండ్ల కొరకై,సీపీఎస్ భూతాన్ని అంతం చేసే వరకు ఇట్టి పోరాటాలను మరింత ఉధృతం చేసి,ఉద్యమించి, పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగుల పెండింగ్ సమస్యలు అన్నింటిని సాధించుకునేంత వరకు పోరాటాలు ఆపేది లేదని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమానికి టి జి ఈ జె ఏ సి జిల్లా కో చైర్మన్లు రమణ రెడ్డి,సురేష్,కృష్ణారెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్,మోహన్,టీజీఈ జేఏసీ జిల్లా కార్యవర్గ సభ్యులు నేతికుంట శేఖర్,శ్రీకాంత్,వినోద్,ప్రశాంత్,బాలయ్య,అమృత్ కుమార్,చిట్టి నారాయణరెడ్డి,నాగరాజు,పోల శ్రీనివాస్,జాఫర్ హుస్సేన్,జాకీర్ హుస్సేన్,కృష్ణమూర్తి,విజయలక్ష్మి,స్వామి,మాణిక్యం,శంతన్, వినీత,శశికాంత్ రెడ్డి,సృజన్‌కుమార్,రాజశేఖర్,ప్రవీణ్‌రాజ్,జ్ఞానేశ్వర్‌రెడ్డి,సూర్య ప్రకాష్,మంజుల,ఇందిరా,గీతారెడ్డి శ్రీవేణి,పద్మ, విజయలక్ష్మి,శ్రీప్రియ,తదితరులు ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరిమణులు అధిక సంఖ్యలో హాజరైనారు.

## మంథని ప్రభుత్వ హాస్పటల్ ని సందర్శించిన సీపీఎం బృందం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య



మంథని, సెప్టెంబర్ - 01 (నేటి శుభోదయ) : సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై. యాకయ్య ఆధ్వర్యంలో సోమవారం మంథనిలో ప్రభుత్వ హాస్పటల్ ని సిపిఎం బృందం సందర్శించారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి. వార్డులతో పాటు ల్యాబ్ ,ఎక్స్రే, డయాలసిస్ సెంటర్ ,బ్లడ్ బ్యాంకుల పనితీరును పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రజలు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని వీరికి మెరుగైన వైద్యం అందించాలని నాణ్యమైన భోజనం పెట్టాలని వైద్యులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.అలాగే డాక్టర్లను నర్సులను,ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయాలని , డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ సెంటర్లను నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంథనిలో నిర్మాణం జరుగుతున్న 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఈ విషయంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బూడిద గణేష్ ,ఆర్ల సందీప్ , గొర్రెంకల సురేష్ ,మంథని లింగయ్య ,బాబు రవి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముష్కి చెరువు వద్ద హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శన



రాజేంద్రనగర్,సెప్టెంబర్1(నేటి శుభోదయ):ముష్కి చెరువు వద్దకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ విచ్చేసారు.గతంలో ధ్రువాన్సు ఎన్జీవో మరియు తత్వ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి ఆగస్టు వరకు గడువు ఇవ్వబడింది.ఆ గడువు ముగియడంతో,హైడ్రా అధికారులు,ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువును పరిశీలించారు.పనులు నత్తనడకన సాగుతున్నాయని గమనించిన కమిషనర్,రాబోయే రెండు వారాల్లో ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో పోసిన మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు.ఇందుకు హైడ్రా నుంచి కూడా మిషన్‌ను పంపుతామని తెలిపారు.అభివృద్ధి ప్రణాళికలపై సమగ్ర చర్చలు జరిపి,దానికి కావాల్సిన సహకారం హైడ్రా నుంచి లభిస్తుందని తత్వ సంస్థ వారికి మరియు ప్రజలకు హామీ ఇచ్చారు.గడువు ముగిసిన సమయానికి స్వయంగా వచ్చిన హైడ్రా కమీషనర్ రంగనాథ,ఆధికారుల యొక్క నిబ్బద్ధత కు ప్రజలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.హైడ్రా కమీషనర్ రంగనాథ,ఇన్స్పెక్టర్ రాజశేఖర్,ఇతర అధికారులు ఇరిగేషన్ డి.ఈ.రమాదేవి,ఏ.ఈ.నరేంద్,హనుమాన్ దేవాలయం నిర్వాహకులు,చుట్టుపక్కల అపార్ట్మెంట్ నివాసితులు,ముఖ్యంగా మహిళలు,స్థానిక యువకులు, సీనియర్ సిటిజెన్స్,ప్రజలు చెరువు పచ్చదనాన్ని,ప్రకృతి పరిరక్షణను,అలాగే మంచినీటితో నిండి ఉండే చెరువు అవసరాన్ని బలంగా ప్రస్తావించారు.ప్రజలతో కలసి కమిషనర్ బైపాస్ ఛానల్ ద్వారా చెరువులోకి వస్తున్న మంచినీటిని పరిశీలించి అభినందనలు తెలిపారు.అనంతరం సంకటహరణ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## క్షతగాత్రులకు జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరామర్శ



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ : 02) అనకాపల్లి పాడేరు మండలం చింతల విధి సమీపంలో ఆదివారం సాయంత్రం వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపు పై స్కార్పియో దూసుకొచ్చి ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వంతల దాలిమా, కొర్ర విశ్వ లను పరామర్శించే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వీరితో పాటు దోడుపుట్టు సర్పంచ్ తండ్రి హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న చందోర్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడ వైద్యులకు సూచించారు. క్షతగాత్రులు పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారని త్వరగా కోలుకునేలా అన్ని రకాలుగా వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరునట్లుగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సుభద్ర గారు మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు పాడేరులో దురదృష్టవ శాత్తు జరిగిన ఈ ప్రమాదం తన దిగ్భ్రాంతిక గురిచేసిందన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620